జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ బుధవారం 27 మే 2026 సంపుటి : 01 సంచిక :153 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు'

- రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా?
- అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్ముజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు
- ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది
- ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర




## దేశంలోకి చొరబాట్లు.. అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ

- అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది.
- గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశాం
- జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారింది



**హైదరాబాద్**

అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమ త్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు.



## అధిక ఉష్ణోగ్రతలు.. అందుకే విద్యుత్‌లో అంతరాయం

- అనుమతులు లేని హోర్డింగ్ లతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం
- సమస్యల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1912
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## సైబర్ నేరాలను అరికట్టడానికి

# పటిష్టమైన వ్యవస్థ

- బాగా పనిచేస్తే ప్రశంసలు
- నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్ క్లాసులు
- సీఎం చంద్రబాబు
- నిబంధనల పేరుతో ఫైళ్లను తొక్కిపెడతామంటే కుదరదు
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారుల తీరుపై సీఎం సీరియస్
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి ఓరియంటేషన్ క్లాసులు



**అమరావతి**

సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోద యోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సేవలు ప్రజలకు - మిగతా3లో

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!
- హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్
- బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

- కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు
- వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- దిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



## నిర్దష్టమైన ఓటరు జాబితాలు

# తయారు చేద్దాం



- రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి
- రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శ్రీ వివేక్ యాదవ్
- ఎస్ఐఆర్-2026 పారదర్శకంగా నిర్వహిస్తాం
- ఎస్ఐఆర్-2026 - 4.16 కోట్ల ఓటర్లకు ఇంటింటికీ ఫారాలు
- జూలై 21న ముసాయిదా, సెప్టెంబర్ 22న తుది జాబితా
- ఎస్ఐఆర్‌పై అఖిలపక్ష భేటీ బీఎల్ఏలను నియమించాలని పార్టీలకు సీఈవో స్పష్టీకరణ

**అమరావతి**

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటర్ల జాబితాను స్వచ్ఛంగా, నిర్దిష్టంగా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -- 2026 కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు పర్చే అంశంపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వేగవంతమైన పట్టణీకరణ, ఉపాధి, విద్యా అవసరాల కోసం జరిగిన వలసలు, జనాభా మార్పులు వంటి పరిణామాల కారణంగా ఓటరు జాబితాలలో మరణించిన వ్యక్తుల పేర్లు - మిగతా3లో



## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్
- మరోసారి సీఎన్‌జీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఫైర్
- ప్రధాని మోదీని ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

## ఏఐ ఆధారిత వైద్య సేవల్లో

# ముందుడుగు

పొరుగు రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిన ఏపీ

నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ సెక్రెటరీ కిరణ్ గోపాల్

మంగళగిరిలో ఏఐ ఆధారిత వైద్య సేవల సదస్సులో వెల్లడి



**మంగళగిరి**

ఆరోగ్య రంగంలో కతిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెను వినియోగించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య సేవల్లో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత ఇన్నోవేషన్లను వైద్య సేవల్లో ఉపయోగించి, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ రాష్ట్రంలో వచ్చిన అనుభవంతో భారత్ లో ఎప్పుడైనా, ఎక్కడైనా ఏఐ ఆధారిత సేవలను ఆరోగ్య రంగంలో వినియోగించేందుకు ఏపీ ప్రభుత్వం చేసిన - మిగతా3లో

# రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్‌కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్-బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.



**ప్రాజెక్ట్ పూర్తి వివరాలు**

చినాబ్- బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్-స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (చీవ్రూజ) చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

**హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి**

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

“చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు.” అని ప్రవీణ్? శర్మ అన్నారు.

2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్-యమునా లింక్ (ఠూ) వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. “భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఠూ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్-స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది.” అని అన్నారు. చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు. లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

**పంజాబ్-హరియాణ జల వివాదం**

పంజాబ్, హరియాణల మధ్య వివాదం రావి, బియాస్ నదుల నీటి పంపిణీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఈ వివాదానికి అతిపెద్ద అంశం సట్లెజ్-యమునా లింక్ (ఠూ) కాలువ ప్రాజెక్ట్. 1966లో పంజాబ్ నుంచి హరియాణను వేరు చేసిన తర్వాత ఈ వివాదం ప్రారంభమైంది. ఇది నదీ జలాల పంపిణీపై విభేదాలకు దారితీసింది. 1976లో పంజాబ్, హరియాణలకు చెరో 3.5 మీఏఫ్ అదనపు రావి-బియాస్ జలాలను కేంద్రం కేటాయించింది. తర్వాత 1981లో పంజాబ్, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు జల-పంపకం ఒప్పందాన్ని అమలు చేయడానికి ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కిందనే ఠూ కాలువ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఈ ప్రతిపాదిత ఠూ కాలువ 214 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ కాలువ ద్వారా పంజాబ్ నుంచి హరియాణకు రావి-బియాస్ నదుల నుంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. దీని మొత్తం పొడవులో 122 కిలోమీటర్లు పంజాబ్‌లో, 92 కిలోమీటర్లు హరియాణలో నిర్మించాల్సి ఉంది. హరియాణ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని చాలా కాలం క్రితమే పూర్తి చేసింది. అయితే, పంజాబ్ 1982లో నిర్మాణం ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనులను నిలిపివేసింది. 1990లో ఈ కాలువ చీఫ్ ఇంజనీర్ హత్యకు గురవడంతో నిర్మాణం నిలిచిపోయింది. పూర్తయిన కాలువలోని కొన్ని భాగాలను ఆ తర్వాత మట్టితో పూడ్చివేశారు. “ఈ ప్రాజెక్ట్ దేశానికి, హిమాచల్ ప్రదేశ్? ప్రజలకు ప్రయోజనకరమైనది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ చర్య చాలా అవసరం. ఏదేమైనా దేశ నీటి వనరులను ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలి. ఈ ప్రాజెక్ట్ ద్వారా చినాబ్ నీటి ప్రతి చుక్కను ఉపయోగించుకోవడమే కాకుండా బియాస్ నదికి కూడా మళ్లించుకోవచ్చు. ముఖ్యంగా హిమాచల్ విద్యుత్? ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది.”

రాజ్‌కుమార్ వర్మ, జలవిద్యుత్ నిపుణుడు “నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదట సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత ఇప్పుడు దేశ నదీ జలాలను ఇక్కడి ప్రజల కోసమే ఉపయోగించాలని నిర్ణయించింది. చినాబ్, జీలం నదులపై రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూరుస్తుంది. చినాబ్ ఉపనది చంద్రభాగ నది మళ్లింపు నీటి కొరతను పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కొత్త అవకాశాలను కల్పిస్తుంది.” అని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కరణ్ నందా అన్నారు.

“చినాబ్, వితస్తా నదుల జలాలు మనవే. భవిష్యత్తులోనూ మనవిగానే ఉంటాయి. ఈ వనరులను ఇకపై మన పౌరుల కోసమే వినియోగిస్తాం. సింధు జలాల ఒప్పందాన్ని దేశానికి ప్రయోజనకరమైనదిగా పరిగణించలేము. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు బయట నుంచి వచ్చే ఉగ్రవాదానికి భారతదేశం తగిన రీతిలో గట్టి సమాధానం ఇస్తుంది.” రచయిత-సంపాదకుడు నవనీత్ శర్మ అన్నారు.

# కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా ‘క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్’ను విడుదల చేశాయి.



**ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు**

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు దిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది.

**దిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ‘క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్’ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది.

క్వాడ్ దేశాలు ‘క్వాడ్ నెక్సస్’ ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# జూన్ 1 నుంచి ‘ధరల బాదుడు’ మొదలా?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది కేవలం వాహనదారులకు షాక్ మాత్రమే కాదు.. రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు. అయితే ఈ పెంపు ప్రభావం ప్రతి ఇంటి బడ్జెట్‌ను కుదిపేసే పరిస్థితి రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర. కూరగాయల నుంచి పాలు వరకు.. ఆన్‌లైన్ డెలివరీ నుంచి విమాన టికెట్ల వరకు.. అన్నీ డీజిల్, పెట్రోల్‌పైనే ఆధారపడతాయి. దాంతో ఇంధన ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ ప్రభావం సామాన్యుడి జేబుపైనే పడుతుంది. ముందుగా ప్రజా రవాణాలో బస్సులు, ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల ఛార్జీలు పెరగొచ్చని తెలుస్తోంది. సరుకు రవాణా ఖర్చులు పెరిగితే మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పాల ధరలు మరింత పెరగొచ్చు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి. త్వరలోనే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ రేట్లు కూడా పెరగొచ్చని అంచనా. ఇక ఫుడ్ డెలివరీ యాప్‌లు, ఈ-కామర్స్ కంపెనీలు కూడా డెలివరీ ఛార్జీలను పెంచవచ్చు. ప్రస్తుతం డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్న కంపెనీలు.. పెరిగిన లాజిస్టిక్స్ ఖర్చుల కారణంగా ఆ ఆఫర్లను తగ్గించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు, నీటి పంపులు వంటి వ్యవసాయ పరికరాల కోసం రైతులు డీజిల్‌పైనే ఆధారపడతారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు పెరిగి.. చివరకు ఆ భారం ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. ఇప్పటివరకు ఇన్‌ఫ్లేషన్‌ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ వచ్చింది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడం, అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు చల్లారే సూచనలు లేకపోవడం, హర్మూజ్‌లో అనిశ్చితితో రాబోయే రోజుల్లో మరిన్ని ధరల పెంపు తప్పదన్న చర్చ వినిపిస్తోంది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు



దేశ రాజధాని దిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ ‘ఇన్‌ఫ్లేషన్ మ్యాన్’ అంటూ వ్యాగ్యాస్త్రాలు సంధించింది. దిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ. 2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ. 83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ. 2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ. 1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. “ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ. 2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ. 6 పెరిగింది” అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది. సామాన్య ప్రయాణికులపై ప్రభావం దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం దిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది.

**విమర్శలను ఖండించిన కేంద్రం**

సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ. 14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.

**గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శలు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ. 102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013-14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ. 58.50 ఉండగా ప్రస్తుతం అది రూ. 95.32కు చేరిందని వివరించారు.

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్-అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, “వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము” అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్?లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్?కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. “ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్?లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్? (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది” అని జైశంకర్ పేర్కొన్నారు. దిల్లీ-వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. “ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం” అని పేర్కొన్నారు.

**ఇరుదేశాలకు లాభమే!**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. “గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా-భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం” అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

**చైనా గుత్తాధిపత్యానికి చెక్?**

హై-టెక్? ఎలక్ట్రానిక్స్?, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్?, రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛాత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్?లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్?ను భారత్?-అమెరికాలు కుదుర్చుకున్నాయి.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలమైన జిల్లా విద్యాశాఖ అధికారులు-ఎఐయస్ ఎఫ్

**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** జిల్లావ్యాప్తంగా రేకుల షెడ్డులలో పాఠశాలల నిర్వహణ- విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలు ఎంఇఒ .డిఇఒ,డిఇఒల చేతివాటం-పర్యవేక్షణ లోపం ఏ పాఠశాల డబ్బులు ఇస్తే ఆ పాఠశాల యాజమాన్యానికి ఫీజుల దోపిడీకి బుక్స్ అమ్మకానికి,యూనిఫాం లు అమ్ముకోవడానికి ప్రైవేట్ పాఠశాలల దందాకు గ్రీన్ సిగ్నల్ అదే మన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఒ)జనార్ధన్ రెడ్డి వైనం ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం శూన్యం- విద్యార్థి సంఘాల వినతి పత్రాలు డస్ట్ బిన్ లోకి అదే మన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో జనార్ధన్ రెడ్డి స్టైల్ నంద్యాల జిల్లా వ్యాప్తంగా రేకుల షెడ్డులలో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ఎన్నో ఆటస్థలం, పార్కింగ్ స్థలం, శానిటేషన్ సర్టిఫికెట్స్, అర్హత కలిగిన అధ్యాపకులు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నయా దందాకు జిల్లా విద్యాశాఖ అధికారులే సపోర్ట్ చేస్తున్నారా ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి డీఈఓ కు అందుతున్న ముడుపులెన్ని నంద్యాలలో ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల దోపిడీపై ముందస్తు అడ్మిషన్లపై ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్నటువంటి దందాపై చర్యలు తీసుకోనటువంటి నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఒ)జనార్ధన్ రెడ్డి పై విచారణ చేపట్టాలి స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఎఐయస్ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరిన ఎఐయస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పి.ఎర్రిస్వామి ఈ సందర్భంగా ఎఐయస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అక్రమ ఫీజుల దోపిడీలు ముందస్తు అడ్మిషన్లు రోజురోజుకు చెలరేగిపోతున్నప్పటికీ




విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అంతేకాకుండా నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ ఇరుకిరుకు తరగతి గదులలో పాఠాలు బోధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పాఠశాలల్లో శానిటేషన్ సర్టిఫికెట్ లేకుండా, ఆట స్థలం లేకుండా, పార్కింగ్ స్థలం లేకుండా, అర్హత కలిగినటువంటి అధ్యాపకులు లేకుండా పాఠశాలల నిర్వహిస్తున్నారు. మరి కొన్ని పాఠశాలలో స్కూలు యూనిఫామ్స్, టై, షూ,బెల్ట్ పుస్తకాలను కూడా స్కూల్లోనే కొనాలంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఫీజులకు దందాకు పాల్పడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ జనార్ధన్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి వస్తున్నటువంటి ముడుపులు తీసుకొని అటువంటి పాఠశాలలపై కన్నెత్తి చూడకపోవడం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వారన్నారు. కావున జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దందాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తూ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోనటువంటి డిఈఓ జనార్ధన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐయస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి ఎఐయస్ ఎఫ్ నాయకులు శంకర్, రమణ, వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఉపాధి పనులు జరగనిచోట ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

**ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలి.**
**ఉపాధి కూలీలకు పని భద్రత కల్పించాలి**
**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం**

**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడంతో ఉపాధి కూలీలకు పనులు లేక ఉన్నారని వారికి వెంటనే ఉపాధి పనులు కల్పించాలని. ఉపాధి కూలీలకు ఫోటో యాప్ రెండు సార్లు రద్దు చేయాలని. ఉపాధి కూలీలకు పని భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా పిడి సూర్యనారాయణ గారికి డిమాండ్స్ కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. ప్రతాప్ ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని 30 మండలాలలో కేవలం కొన్ని మండలాలు మాత్రమే ఉపాధి పనులు ప్రారంభం జరుగుతున్నాయని కానీ మిగతా మండలాలలో ఉపాధి కూలీలకు పనులు చూపించడం లేదని కొన్ని మండలాలలో రాజకీయ పరంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించ లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే జిల్లా అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి పనులు చేపట్టాలని ఉపాధి పనులు జరిగే చోట ఉపాధికూలీలకు మజ్జిగ పంపిణీ హామీ పథకం ఓఆర్ఎస్



ప్యాకెట్లు, మెడికల్ కిట్లు, పనిచేసే ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలని ఉపాధి కూలీలకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 5,30 నుండి 10. గంటల వరకు పనులు జరుగుతున్న చోట టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలోని ఉపాధి పనులు జరిగే చోట ఉపాధి కూలీలకు వడదెబ్బ వల్ల మరణించిన, ఏదైనా ప్రమాదానికి గురైన 5 లక్షల పరిహారం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే విడుదల చేయాలని. ఫోటో యాప్ విధానాన్ని రద్దు చేయాలని. ఉపాధి కూలీలకు పని భద్రత కనిపించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.

# బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దుదాం

**బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి**

**గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, ×జణూ సూపర్ వైజర్ శిభారాణి పిలుపు**

**బాలల హక్కుల రక్షణకై గ్రామస్తుల ప్రతిజ్ఞ**

**హోళగుంద,మే 26,ప్రజా జ్యోతి న్యూస్ –** పిల్లల రక్షణే సమాజ రక్షణ అని,చట్టప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమని సూపర్ వైజర్ శిభారాణి,పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్,ఎం వి ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ సేవా నాయక్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, సురక్షితమైన భద్రత కల్పించినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది అని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం నాడు చిన్నహేట గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధమే ముఖ్య ఉద్దేశంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిభారాణి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల భవిష్యత్తుతో పాటు వారి ఆరోగ్యం కూడా పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన





వ్యక్తం చేశారు. చిన్న హేట గ్రామంలో ఇకపై ఎలాంటి బాల్య వివాహాలు జరగనివ్వబోమని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చూస్తామని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక సభలో పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, ఎంపీటీసీ శివన్న, వీఆర్వో దామోదర్, ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో చిన్న హేట గ్రామ ప్రజలు, మహిళలు, యువత కలిసి బాలల హక్కుల రక్షణకై ముక్తకంఠంతో ఒకరినొకరు చేయి కలుపుతూ ప్రత్యేక ప్రతిజ్ఞ (వాగ్దానం) చేశారు. గ్రామాన్ని బాల్య వివాహాలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వారంతా సంకల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ ఆయాలు,స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు చిన్న హేట గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రుల సమీక్ష సమావేశం



**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** ఈరోజు నంద్యాల పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలిసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రాబోయే సీజన్‌కు అవసరమైన యూరియా లభ్యత, ఎక్కడైనా కొరత పరిస్థితులు ఉన్నాయా వంటి అంశాలపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు . రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించాము. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, సివిల్ సప్లైస్ డీఎం, డీపీఓ, మార్క్‌ఫెడ్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ గుండె చప్పుడు - సిద్ధేశ్వరం అలుగు

**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** రాయలసీమ నీటి హక్కుల సాధనలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిన సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన”కు 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న మహాసభకు రాయలసీమ అభిమానులందరికీ హృదయపూర్వక ఆహ్వానం. ఈ సమావేశాన్ని విజయవంతం చేసి సీమ ఆత్మగౌరవం కోసం, నీటి హక్కుల కోసం, పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం దశాబ్ద కాలంగా సాగుతున్న ప్రజా ఉద్యమాన్ని బలపరచండి. వేదిక : ఎయస్ ఆర్ కళ్యాణ మండపం, దావోలు మెట్ట, జాతీయ రహదారి పక్కన, నంద్యాల తేది : మే 31, 2026 (ఆదివారం) సమయం : ఉదయం 9:30 గంటల నుండి ఈ సమావేశానికి ముఖ్య అతిధులు ... శ్రీ వడ్డె శోభానీద్రీశ్వర రావు , కన్వీనర్, ఏ పి రైతు సంఘాల సమన్వయ సమితి జస్టిస్ గోపాల గౌడ విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయ మూర్తి శ్రీమతి ఝాన్సి, అధ్యక్షులు, ఏ పి రైతు కూలి సంఘం ప్రొఫెసర్ వెంకటేష్, హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాయలసీమ సాగునీటి సాధన సమితి.




## మహానాడు ఎన్టీఆర్ జయంతి తెలుగుజాతి కీర్తి మహోత్సవం




**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహా నాయకుడు ఎన్టీఆర్ జయంతి తెలుగుజాతి కీర్తి మహోత్సవం మహానాడు... అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితి నేపథ్యంలో ప్రధాని మోడీ పిలుపుమేరకు హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నారు, శ్రీ శక్తి థీమ్ తో జరిగే మహానాడు ను “నా తెలుగుదేశంబి నా బాధ్యత” గా నిర్వహించాలని కోరుతోంది. కార్యకర్తలు, పార్టీ అభిమానులు వారి వారి ఇంటి పైన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి... ఆ జెండాతో సెల్ఫీ దిగి దానిని మీ మీ సామాజిక మాధ్యమాలలో మహనాడు.2026 హ్యాస్ ట్యాగ్ తో షేర్ చేయండి.. మహానాడు వేడుక ముందుగానే మొదలైందని ప్రపంచానికి చాటండి..

## ఉపాధి హామీ పనులు - శరవేగం..



**(ప్రజా జ్యోతి న్యూస్) :మే 26 పల్నాడు,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు జోరుగా ఊపొందుకుంటున్నాయి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పంట చేలు కాలవలను పరిశీలన చేసి రైతులకు పంట సాగు బడికి ఇబ్బంది లేకుండా నీళ్లు వచ్చే కాలవలకు మరమ్మతులు చేపిస్తున్నారు మండుట ఎండాకాలం పనులేమీ లేనప్పటికీ ఉపాధి పనులు కల్పిస్తున్నారని అధికారులపై కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.

## 28 ,29 తేదీలలో చెన్నూరులో మినీ మహానాడు,

**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 26** చెన్నూరులోని గోసుల కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 28,29, బుధవారం, బేస్తవారం మినీ మహానాడు జరుగుతుందని దీనికి జయప్రదం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి. ప్రతి సంవత్సరం మే నెలలో జరిగే మహానాడు పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు మండల వ్యాప్తంగా అందరూ పాల్గొని ఈ మహానాడున విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహానాడుకు పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పి . కృష్ణ చైతన్య రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొంటారని, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా ఆయన ప్రత్యేకమైన కార్యక్రమంలో ఉంటాయని తెలిపారు

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత నకిలీ ఎపికే ఫైల్స్, నిషేధిత లోన్ యాప్స్ మరియు సరికొత్త సైబర్ మోసాలపై నంద్యాల జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిక

**అప్రమత్తతే సైబర్ నేరాలకు ఏకైక నివారణ.... మీ సైబర్ భద్రత -- మా బాధ్యత**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్**

**నంద్యాల:మే=26ప్రజాజ్యోతి** ఇటీవలి కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలందరూ సైబర్ భద్రత పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునిల్ షోరాణ్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా నకిలీ ఎపికే ఫైల్స్, అనధికార లోన్ యాప్స్, అధిక లాభాల ఆశ చూపించడం (వాట్సాప్ ,ఇంస్టాగ్రామ్) మరియు ఇతర డిజిటల్ మోసాల పట్ల కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది.

**1. నకిలీఎపికే ఫైల్స్ తీవ్ర ముప్పు**

సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఎస్ఎంఎస్ (యస్ యం యస్) ల ద్వారా ఆర్ టీ ఒ ఇ చలనా,యస్ బీ ఐ - రివార్డ్స్,వోనా -అప్డేట్ ,వెడ్డింగ్ ఇన్విటేషన్ లింకులు పంపిస్తారు జాగ్రత్త.

ఈ లింకుల ద్వారా డౌన్‌లోడ్ అయ్యే . ఎపికే ఫైల్స్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయితే, మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ఓటిపి) లు మరియు వ్యక్తిగత డేటా మొత్తం సైబర్ ముఠాల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ యాప్ స్టోర్ మినహా, ఇతర మూలాల నుండి ఎటువంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు.

**2. నిషేధిత లోన్ యాప్స్ ఊబిలో పడకండి**

తక్కువ వడ్డీకే, ఎటువంటి పత్రాలు లేకుండా తక్షణమే లోన్ ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మవద్దు. ఆర్‌బీఐ గుర్తింపు లేని నిషేధిత లోన్ యాప్స్ లు మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ సమాచారాన్ని దొంగిలిస్తాయి. ఆ తర్వాత మీ నకిలీ ఫోటోలను సృష్టించి, మీ బంధువులకు పంపుతామని బెదిరిస్తూ భారీగా డబ్బులు వసూలు (బ్లాక్‌మెయిల్) చేస్తారు అప్రమత్తంగా ఉండండి.అత్యవసరమైతే కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను మాత్రమే సంప్రదించండి.



**3. ప్రస్తుతం జరుగుతున్న ఇతర సైబర్ నేరాలులి**

డిజిటల్ అరెస్ట్ సిబిఐ ఈడీ పోలీస్ లేదా కొరియర్ సంస్థల అధికారులమంటూ వీడియో కాల్స్ చేసి, మీ పైన కేసులు ఉన్నాయని మానసికంగా భయపెట్టి, లక్షలు వసూలు చేస్తారు. చట్టంలో ఎక్కడా 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం లేదు. ఎవరైనా డిజిటల్ అరెస్ట్ మోసానికి గురి అయితే ముందుగా పోలీస్ సహాయం కొరకు 112,100 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు.

ఇన్వెస్ట్‌మెంట్ టాస్క్ మోసాలు పార్ట్-టైమ్ జాబ్స్, యూట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే డబ్బులు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల పేరుతో టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.

**జిల్లా పోలీస్ శాఖ వారి ముఖ్య సూచనలు:**

1.బ్యాంక్ అధికారులు, పోలీసులు ఎప్పుడూ ఫోన్ లలో మీ ఒటిపి ఎటీయం పిన్, లేదా పాస్‌వర్డ్‌లను అడగరని గ్రహించండి.

2.తెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ (ముఖ్యంగా వాట్సాప్ లో) ఎత్తకండి.

3.ఏదైనా లింక్ క్లిక్ చేసే ముందు అది నిజమైనదా కాదా అని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి.

ఏవైనా సైబర్ మోసానికి గురైతే లేదా మీ చుట్టుపక్కల వారు సైబర్ మోసానికి గురైతే, మొదటి 24 గంటల లోపు ఫిర్యాదు చేయండి.

జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కాల్ చేయండి లేదా వెబ్‌సైట్‌ను సందర్శించండి.లేదా మీ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించండి.

## అనంతగిరి మండల కేంద్రంలో 27. 28 తేదీలలో జరుగు మహానాడు కార్యక్రమానికి మండల

**తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు.నాయకులు. అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలి.**

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమరాజు పిలుపు.**



**అనంతగిరి మండలం. మే 26. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రంలో ఈనెల ఈనెల 27. 28.తేదీలలో జరుగు మహానాడు కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పలు అనుబంధ సంఘాల ప్రతినిధులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు భీమరాజు పిలుపునిచ్చి విజ్ఞప్తి చేశారు. ప్రతి నాయకుడు.ప్రతీ కార్యకర్త తెలుగుదేశం పార్టీ నిబంధనల ప్రకారం కార్యక్రమానికి హాజరైన వ్యక్తులు పసుపు చొక్కా ధరించి.తెలుగుదేశం పార్టీ మంజూరు చేసిన పార్టీ గుర్తింపు కార్డు మెడలో వేసుకుని హాజరుకావాలని నాయకుడు భీమరాజు సూచించారు. కార్యక్రమం జరుగు రెండు రోజులు కూడా భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు.కార్యకర్తలకు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండల పార్టీ తగు చర్యలు తీసుకుందని తెలిపారు. కార్యకర్తలు నాయకులు గుర్తించి విజయవంతం చేయాలనికోరారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ముమ్మిడివరం అసెంబ్లీ నాయకులు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ కాలేజీ ఆడిటోరియంలో రెండు రోజులపాటు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ అభియాన్ 2026 జిల్లా కార్య శా ల సందర్భముగా భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం కు ముమ్మిడివరం నియోజకవర్గ నాయకులు జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టా సూరిబాబు నంద్యాల చంటి ముమ్మిడివరం అసెంబ్లీ లోగల ఐదు మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు చివరి రోజు ముగింపు కార్యక్రమం కు కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ హాజరై జన సంఘం నుంచి భారతీయ జనతా పార్టీ ఏ విధముగా ఆవిర్భావం జరిగినది పూర్తిగా కార్యకర్తలకు వివరించడం జరిగింది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అధిక సంఖ్యలో కార్యకర్తలకు పోటీ చేసే అవకాశం కల్పిస్తాం బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపవీతం చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించవలసిందిగా కోరినారు

# మహాజాతర మహాఅద్భుతం!..







**ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా శ్రీరాజులస్వామి జాతరకు భారీ ఏర్పాట్లు!..**

**ఆదివాసీ నాయకపోడు వంశీయుల ఆరాధ్యదైవం రాజుల స్వామి!..**

వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతి ప్రతినిధి) దెండేళ్ళకోకసారి జరిగే ఆదివాసీ నాయకపోడు శ్రీ రాజుల స్వామి,మహాజాతర ఉత్సవాలకు భారీఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. వివరాలోకి వెళ్తే! ఆదివాసీ నాయకపోడు వంశీయుల ఆరాధ్యదైవం శ్రీకొర్రాజులుస్వామి,నిలువెత్తు నిదర్శనం. పోలవరం జిల్లా చింతూరు డివిజన్, వరరామచంద్రాపురం, మండలం,రేఖపల్లిలో కొలువైన కొర్రాజుల స్వామి,మహాజాతర రెండేళ్లకోక సారి వేలాదిమంది భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో ఈ సంత్సరం జూన్ మొదటివారంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు భారీగానే జరుగుతున్నాయి. నాయకపోడు ఆదివాసీలు గ్రామపెద్దలు యువత జాతర ఏర్పాట్లు పనులు మొదలు పెట్టారు.రేఖపల్లి శివారు చెరువు ప్రాంతంలో ఆలయ ప్రాంగణంలో నిర్వాహణ ఏర్పాట్లు చేపట్టారు. మండల నలుమూలాల నుంచే కాకుండా తెలంగాణ, ఛత్తీష్గడ్,ఒరిస్సా,పక్క మండలాలైన కూనవరం, చింతూరు, ఎటపాక, అశ్వారావుపేట, కుక్కునూరు, వెళ్ళేరు పాడు, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.అందుకు తగ్గట్లే ఏర్పాటు కూడా నిర్వాహ కులు చేస్తారు.తాతముత్తాత కాలం నుండి పూర్వీకులు ఈరేఖపల్లి, గ్రామంలో ఈజాతర జరుపుకొంటూ వస్తున్నారు.అట్టి సాంప్రదాయాన్ని నేడు ఉన్న వారి వంశీయులు అదే విధంగా నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకుంది.శ్రీ కొర్రాజులు స్వామిని,ఎంతో మహిమగల దైవంగా,ఆదివాసీ నాయకపోడు వంశీయులు విశేషంగా భావించి కొలుస్తారు.జాతర మే నెల 30 నుండి ప్రారంభమై జూన్ 9 వ తారీకుతో సుమారు 11 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహిస్తారు.ప్రతీ ఇంట్లో బంధువులు, స్నేహితులతో ఊరు ఊరంతా కళ, కళలాడుతుంది.గ్రామంలో పండుగ వాతావరణం ఒక్కసారిగా ఏర్పడుతుంది. పెద్ద సార్లమ్మ,చిన్న సార్లమ్మ, తల్లులు,కొడుకు చివరిరోజు అగ్నిగుండాల కార్యక్రమంతో రేఖపల్లి లో జాతర ఉత్సవాలు ముగుస్తాయి.ఆదిశగా భారీ ఎత్తున ఏర్పాట్లులో నిర్వాహకులు ఇప్పటి నుంచే కార్యక్రమాలు మొదలుపెట్టి ఏర్పాట్లు చేస్తున్నారు.శనివారం ఆలయంలో జాతర ఉత్సవాలను ప్రారంభానికి అంకురార్పణగా !కొబ్బరికాయకొట్టి, ఆదివాసీ నాయకపోడు వంశీయులు జాతర పనులు ప్రారంభిస్తారు.ఆలయ(గుడి)ప్రధాన పూజారి సారా పాండు రాజు,నాయకపోడు గ్రామకుల పెద్దలు,చిక్కాల బాల కృష్ణ, (బాలు)వేటకాని రాముడు,వీర్ల నాగేశ్వరరావు,బేతి తిరుపతయ్య,కొట్టు ముత్యాల రావు,బేతి నాగేశ్వరరావు, బేతి సారయ్య, వీర్ల శ్రీనివాసరావు, వేటకాని మల్లయ్య,సూరిబాబు, సత్యనారాయణ,యువత ఆలయ కమిటీ సభ్యులుఅందరి సహాకారంతో శ్రీకొర్రాజుల మహాజాతర ఏర్పాట్లుచేస్తూ సంబరాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు.ఈఏడాది భక్తులు భారీగా వచ్చేఅవకాశాలు ఉన్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేస్తూ,మహాజాతర చివరిరోజు సుధూరప్రాంతాల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకొనే విధంగా నాయకపోడు సేవాసంఘం పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సిద్ధమౌతున్నారు.



## నక్కావానిపల్లిలో తీవ్ర త్రాగునీటి సమస్య

**బోర్ నీటిని పొలాలకు మళ్లించడంతో గ్రామస్తుల ఆందోళన**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం నక్కావానిపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గ్రామానికి సరఫరా కావాల్సిన త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సంబంధించిన బోర్ వెలుపల ప్రాంతంలో ఉండటంతో నీటి సరఫరా కష్టతరంగా మారిందని తెలిపారు. అదే బోర్ నుండి వచ్చే నీటిని కొందరు రైతులు తమ పొలాలకు మళ్లించడంతో గ్రామంలోకి సరిపడా నీరు రావడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో త్రాగునీటి కోసం గ్రామస్తులు బిందెలతో గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ సమస్యపై ఇప్పటికే పంచాయితీ అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. వేసవి కాలంలో నీటి కొరత మరింత పెరిగే అవకాశముండటంతో అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి తగిన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మండల మినీ మహానాడుకు సన్నాహాలు

**స్థలం పరిశీలిస్తున్న టిడిపి నేతలు**



**నంద్యాల( శిరివెళ్ల) ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండల కేంద్రములో మినీ మహానాడు కార్యక్రమం. పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నిర్వహించేందుకు టిడిపి నేతలు సన్నాహాలు చేస్తున్నారు. మండల స్థాయి మినీ మహానాడు ఏర్పాటు కోసం నేడు సంత మార్కెట్, గుర్రప్ప హాస్పిటల్ తదితర ప్రదేశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ శిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మండల క్లస్టర్ ఇంచార్జి యామ గుర్రప్ప,శిరివెళ్ల యూనిట్ ఇన్చార్జిలు సూర రామ , మిఠాయిగిరి రసూల్ తదితరులు పరిశీలించారు. మే 27,28 తేదీలలో భారీ ఎత్తున మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నందున కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. మినీ మహానాడు ఏర్పాటు కోసం స్థల పరిశీలనలో పార్టీ కార్యకర్తలు బూత్ ఇన్చార్జీలు సైతం పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలి

**- జిల్లా ఉద్యాన అధికారి,సతీష్**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** 26.5.26 మంగళవారం నాడు మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి చెన్నప్ప అనే రైతుకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన కలిగించారు జిల్లా ఉద్యాన అధికారి సతీష్ .ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలకు మరియు ఎరువుల రాయితీ ఎకరాకు 4200 రూపాయలు ఇస్తున్నామని సతీష్ తెలిపారు.ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ రైతు ధర 23000 రూపాయలుగా ఉందని,కావున మైలవరం మండలంలోని రైతు లు ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలని సతీష్ తెలిపారు. రియా ఆగ్రోస్ ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేఖుఖ్యస్త్రవతీ హరీష్ కి రాబోయే రోజుల్లో ఆయిల్ పామ్ విస్తీర్ణం పెరిగేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ఆయిల్ పామ్ మొక్కలు ఉచితంగా అందిస్తున్న ఈ పథకం లో మైలవరం మండలం లో ఇప్పటికే 125 ఎకరాలకు పైగా రైతులు మొగ్గు చూపి నాటుకున్నారని మరియు డ్రిప్ కూడా 10 ఎకరాల వరకు 90% రాయితీ తో అందచేస్తున్నామని ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి వివరించారు.ఈ క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా రియా ఆగ్రోస్ ప్రతినిధులు గురు ప్రసాద్ ,ఉద్యాన సహాయకులు హరి ప్రసాద్,జగదీశ్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ముమ్మిడివరం నియోజవర్గం బీజేపీ నేతలు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ కాలేజీ ఆడిటోరియంలో రెండు రోజులపాటు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ అభియాన్ 2026 జిల్లా కార్య శా ల సందర్భముగా విచ్చేసిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, ముమ్మిడివరం నియోజవర్గం మార్కెటింగ్ యాడ్ వైస్ చైర్మన్ గొల్ల కోటి వెంకటరెడ్డి డైరెక్టర్ మట్ట సూరిబాబు ఐ పోలవరం మండల బీజేపీ అధ్యక్షులు భైరవమూర్తి, ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు విశేష కృషి చేయాలని సూచించారు.

# జాతరకు నేనూ వస్తా!..





**నాయకపోడు సాంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక శ్రీ కొర్రాజుల జాతర..**

**ఫ్లెక్సీ ఆవిష్కరణలో..**

**ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్..**

**వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆదివాసీ నాయకపోడు సంస్కృతీ సాంప్రదాయాలకు శ్రీకొర్రాజుల మహాజాతర మహోత్సవం,ప్రతీకగా నిలుస్తుందని,చింతూరు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, (ఐ.ఏ.ఎస్) వివరించారు. మంగళవారం,చింతూరు ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారిని కలిసిన పోలవరంజిల్లా ఆదివాసి నాయకపోడు సేవాసంఘం ఆద్వర్యంలో,శ్రీ కొర్రాజులస్వామి, వారి జాతర కమిటి సభ్యులు. 26/05/2026,న పోలవరం జిల్లా, వరరా మచంద్రాపురం, మండలం రేఖపల్లి,గ్రామానికి సంబం ధించిన శ్రీకొర్రాజు లస్వామివారి కొలుపులు ఈనెల 30 నుంచి జూన్ 9 వరకు ఉన్నందున,సంబంధించిన ఫ్లెక్సీ వాల్ పోస్టర్లను చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఐఏఎస్ శ్రీ శుభం నొక్వాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయపోడు సంఘం నాయకులు మరియు రాజులస్వామి, పూజారి మరియు జాతర కమిటి సభ్యులు కొలుపు కార్యక్రమాల గురించి ప్రాజెక్టు అధికారి,శుభం నోక్వాల్,కి వివరించి జాతర,కొలుపులుకు రావాలని, కోరటం జరిగినది. జాతర కార్యక్రమాలు,జరిగే తీరు వివరించారు. అన్నీవిని తప్పకుండా జాతరజరిగే ఏదోఒకరోజు వస్తానని చెప్పటం జరిగినది. ఈసందర్భంగా ఆదివాసీ నాయకపోడు సాంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా శ్రీరాజుల స్వామి, మహాజాతర మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ ర్యక్రమంలో,శ్రీరాజులస్వామి,పూజారి,రేఖపల్లి గ్రామ కులపెద్దలు,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మగౌరవాన్ని ఆంధ్రలో ఎగరవేస్తాం మాలలజాతీయ అధ్యక్షులు వెంకట్రావు

**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్లో మాలల ఆత్మ గౌరవ బావుటాన్ని ఎగరవేస్తామని మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లె వెంకట్రావు అన్నారు చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం నాడు నంద్యాల పట్టణములో నిశాంతి భవనంలో మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లెల వెంకటరావు మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోట్ల గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ రిజర్వేషన్లు రద్దు చేయాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రాష్ట్రములో మాలలకు ఒక రాజ్యసభ సీటు కేటాయించాలని మాల కళాకారులకు మాల హరిదాసులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ మాల ఐక్యవేదిక కన్వీనరు చెరుకుర్ అశోక్ బాలమానుడి రాయలసీమ



అధ్యక్షులు కడియం సాంబశివుడు మాల మహానాడు నంద్యాల జిల్లా అధ్యక్షుడు బండి పాల్గోన్నారుఝ

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే,

**జగన్ మోహన్ రెడ్డి వి ముమ్మాటికి అరాచక, గొడ్డలి రాజకీయాలే: జిల్లా**

**మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆగ్రహం,**



**నంద్యాల:మే=26 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ఖండించారు . జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి గొడ్డలి పార్టీయేనని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు. “మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి ఏం చేశావ్ జగన్?” అని ఆయన ప్రశ్నించారు. వైకాపా పాలనలో ఎన్ని గ్రామాల్లో రాజకీయ హత్యలు జరిగాయో తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, వాటిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జగన్ కు బహిరంగ సవాల్ విసిరారు. జగన్ హయాంలో ఎంత మంది రౌడీ షీటర్లను పెంచి పోషించారో ప్రజలందరికీ తెలుసన్నారు. వైకాపా అరాచకాలను భరించలేకనే ప్రజలు గత ఎన్నికల్లో 151 స్థానాల నుండి 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే ‘ప్రజా వేదిక’ను కూలుస్తానని బహిరంగంగా ప్రకటించడంలోనే జగన్ లోని క్రూరత్వం బయటపడిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో ప్రధానమంత్రికి కూడా లేని విధంగా ఇనుప కంచెల భద్రతను ఏర్పాటు చేసుకున్నారంటే, జగన్ ఎంతటి అభద్రతా భావంతో ఉన్నారో అర్థమవుతోందన్నారు. రాజా రెడ్డిలో ఉన్న క్రూర స్వభావాలన్నీ జగన్ కు వచ్చాయని, ఇప్పటికీ బెదిరించే ధోరణిలోనే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని తగ్గించడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం పరిశ్రమలను మరియు పెట్టుబడిదారులను బెదిరిస్తూ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 17 ఏళ్ల క్రితం రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని, గత ఐదేళ్ల మీ ప్రభుత్వంలో మీ సొంత కుటుంబంలో జరిగిన హత్యలపై ఎందుకు విచారణ జరిపించలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన జగన్ కు తమ పార్టీని విమర్శించే అర్హత లేదన్నారు. చివరకు పత్రికా ప్రతినిధులపై కూడా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ సొంత బాబాయిని చంపిన గొప్ప ఘనత జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతానికి ఫ్యాక్షనిజం, అరాచకాలను పరిచయం చేసిన చరిత్ర జగన్ సొంత కుటుంబానిదన్నారు. జగన్ తీరు ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో వైకాపాకు సింగిల్ డిజిట్ స్థానాలు కూడా రావని జోస్యం చెప్పారు. అలాగే, తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో ‘మహానాడు’ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మరియు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారుఝ

## ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**: జాయింట్ కలెక్టర్కు బీసీవై పార్టీ వినతి**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ:ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై బీసీవై పార్టీ ధర్మయుద్ధం మొదలుపెట్టిందని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ను ఆ పార్టీ బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. జిల్లా కన్వీనర్ రాయుడు నాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఠాపురం బీసీవై పార్టీ కన్వీనర్ శీరం శ్రీను మీడియాతో మాట్లాడారు. విద్య పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం వెనుకబడిన, పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని కోరారు. అలాగే విద్యాసంస్థల ఫీజుల వివరాలను నోటీస్ బోర్డుల్లో బహిరంగంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా, కొంతమంది బడా బాబుల అండదండలతో అక్రమంగా నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలను తక్షణమే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



కాకినాడ రూరల్ బీసీవై పార్టీ కన్వీనర్ కర్రి గోపాలకృష్ణ, గొల్లప్రోలు మండలం కన్వీనర్ మోరుకుర్తి శివ, పిఠాపురం నియోజకవర్గం యూత్ కన్వీనర్ పీతల రాజా మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అడ్డాలో అక్రమ మట్టి రవాణా..

**అధికారుల కళ్ళుగప్పి మాఫియా హల్చల్**



**కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. యు.కొత్తపల్లి మండలంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. నియోజకవర్గ కేంద్రంలోనే ఇంత బహిరంగంగా మట్టి దోపిడీ జరుగుతున్నా, సంబంధిత అధికారులు కళ్ళున్నా కబోదుల్లా వ్యవహరించడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మిట్టమధ్యాహ్నమే మట్టి దోపిడీ**

ఇటీవల కాలంలో మండలంలో మట్టి దొంగల హల్చల్ ఎక్కువైపోయింది. యు.కొత్తపల్లి పెద్ద చెరువును ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను టార్గెట్ చేసిన అక్రమార్కులు.. ఎక్కడికక్కడ జేసీబీలతో తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి వేళల్లోనే కాకుండా, మిట్టమధ్యాహ్నం సమయంలో కూడా అధికారుల కళ్ళు కప్పి భారీగా మట్టిని తరలిస్తున్నారు. జేసీబీలతో చెరువు పరిసరాలను పెద్ద పెద్ద గుంతలుగా తవ్వేసి, పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని బయటకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల పాత్రపై అనుమానాలు ..ఈ అక్రమ రవాణా వ్యవహారం కొంతమంది అధికారులకు ముందే తెలిసినప్పటికీ, వారు చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వయంగా డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి అక్రమాలు జరగడం, దానికి అధికారుల ఉదాసీనత తోడవడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, యు.కొత్తపల్లి మండలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మాఫియాపై, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గొల్లప్రోలు ఈబీసీ కాలనీ లో మురుగునీరే తాగునీరు

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న**

**స్థానికులు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** :గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఈబీసీ కాలనీలో వివిధ వార్డులో తాగునీటి సరఫరా అధ్వానంగా తయారైంది. గత కొన్ని రోజులుగా కుళాయిల ద్వారా వస్తున్న మురికి నీటిని చూసి స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు మురుగునీటిని తలపిస్తుండటంతో స్థానిక ప్రజల ప్రాణాలతో అధికారులు. చలగాట మాడుతున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. మురుగు కాలువలను తలపిస్తున్న తాగునీరు. బీసీ కాలనీకి సరఫరా అవుతున్న తాగునీరు తీవ్రంగా కలుషితమై వస్తోంది. పైప్‌లైన్లు లీకేజీ కావడం లేదా మురుగు నీరు అందులో కలవడం వల్లే నీరు రంగు మారి దుర్వాసనతో వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నీటిని తాగడం పక్కన పెడితే, కనీసం వాడుకోవడానికి కూడా వీల్లేకుండా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగాల బారిన పడుతున్న ప్రజలు కలుషిత నీటిని వాడటం వల్ల కాలనీలో చిన్న పిల్లలు, వృద్ధులు వాంతులు, విరేచనాలు, కామెర్లు, చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయలేక, ఈ మురికి నీటిని తాగలేక నరకం చూస్తున్నామని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం ఈ సమస్యపై స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏవైనా పెద్ద ప్రమాదాలు జరిగే వరకు ఎదురుచూస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, లీకేజీలను అరికట్టి, స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఖాళీ బిందెలతో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## ముగతి స్వర్ణ గ్రామం విసిట్ చేసిన

**ఎస్ జి ఎస్ డబ్ల్యూ భాస్కర్ నాయుడు**




**నందవరం మే 26(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముగతి గ్రామం లో స్వర్ణ గ్రామం విసిట్ చేసిన కర్నూల్ SGSW ఆఫీసర్ భాస్కర నాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్వర్ణ గ్రామం విసిట్ చేసి, సచివాలయం స్టాఫ్ కి ప్రజలకి అందుబాటులో ఉండి మరి సమస్యలు పరిష్కరించాలి. అలాగే సరైన సమయానికి అందరూ అందుబాటులో ఉండాలని తగిన సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల స్వర్ణ గ్రామ అధికారి, పంచాయితీ అభివృద్ధి అధికారి – రవి మరియు స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ కిచెన్ సిబ్బందికి పోషకాహార పరిరక్షణపై నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రాయోగిక శిక్షణ కార్యక్రమం




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మే 26** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద స్మార్ట్ కిచెన్ సిబ్బందికి పోషకాహార పరిరక్షణపై నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రాయోగిక శిక్షణ కార్యక్రమం మూడో బ్యాచ్ రెండో రోజు మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని డా. ఎస్. ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్‌లో ముడి పదార్థాల సరైన నిల్వ విధానాలు, నాణ్యమైన ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజల ఎంపిక మరియు కొనుగోలు పద్ధతులపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రధాన వంటకారులు, సహాయకుల బాధ్యతలు మరియు విధులపై వివరంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించే గుడ్ల కొనుగోలు, నిల్వ మరియు నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక సూచనలు అందించారు. అనంతరం మధ్యాహ్న భోజన మెనూ తయారీపై ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ నిర్వహించారు. పాల్గొన్న వారికి స్మార్ట్ కిచెన్‌ను సందర్శింపజేసి అక్కడ అమలు చేస్తున్న పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రత చర్యలు మరియు శాస్త్రీయ వంట విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శిల్పకళ, డా. కె. సాయి మహేశ్వరి, డా. ఐ. సురేష్ మరియు కుమారి జాంబవి పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 26 మంది స్మార్ట్ కిచెన్ సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేయాలి




**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**రాయచోటి మే 26 ప్రజా జ్యోతి** రాయచోటి మండలం బోయపల్లె గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడిన సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పని ప్రదేశాల వద్ద చల్లటి మంచినీళ్లు, మజ్జిగ, నీడ సదుపాయాలు ఏర్పాటు చేసి కూలీల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా కూలీలు, వృద్ధులు ఎండల కారణంగా అలసటకు గురవుతున్నారని, కొంతమంది అస్వస్థతకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ప్రతి పని ప్రదేశంలో తాగునీరు, మజ్జిగ, నీడ కోసం టెంట్లు, ప్రాథమిక చికిత్స అవసరమైన అందుబాటులో చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగూడెంలో ఈదురుగాలుల బీభత్సం..!!



**- బాధితులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారి భరోసా.**

**- కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ.**



**జి.కొండూరు :( మే 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలో ఈదురుగాలులతో కూడిన అకాలవర్షం ధాటికి తీవ్ర నష్టం వాటిల్లింది. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం గ్రామంలో పర్యటించి నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు ఇళ్ల పైకప్పులు, రేకులు ఎగిరిపోవడంతో పేద కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వారికి జరిగిన నష్టం స్వయంగా చూసి చలించిపోయారు. రెప్పపాటులో ప్రాణాపాయం ముప్పు తప్పిందని వృద్ధులు తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని బాధితులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు హామీ ఇచ్చారు. వెంటనే ఇళ్ల నష్టం అంచనా వేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో, ఆపద కాలంలో ప్రజలు అధైర్యపడవద్దని, ప్రభుత్వం మీకు తోడుగా ఉందని భరోసా ఇచ్చారు. నష్టపరిహార నివేదికను వెంటనే జిల్లా కలెక్టర్ గారికి పంపాలని అధికారులకు తెలిపారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ




పర్యటనలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన హరికథా మరియు సంగీత కార్యక్రమం




**బనగానపల్లె (సంజామల) ప్రజాజ్యోతి:మే=26** సంజామల మండలం, పేరుసోముల గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ విష్ణుకంటి క్షేత్రం 16వ వార్షికోత్సవాలలో భాగంగా రెండవరోజు తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు వై. రమేశ్ బాగవతార్ చే హరికథా, పి. వి. రమణమూర్తిచే సంగీత కార్యక్రమం నిర్వహించారు. సహకార వాయిద్యాలుగా యం. బాలస్వామి కీబోర్డు, పి. ఆనంద్ బాబు తబలా సహకారం అందించారు. పీఠాధిపతి శ్రీ రామ్మోహన్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు స్వామివారి శిష్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ మిల్లర్ ప్రమాదంలో చేయి కోల్పోయిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి జరిగిన ఘటనపై లేబర్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి

**ఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి మే 26 ప్రజా జ్యోతి** మదనపల్లి పట్టణంలోని గొల్లపల్లెకు చెందిన యువ కార్మికుడు పవన్ కళ్యాణ్ (24) కాంక్రీట్ మిల్లర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ విధుల్లో తీవ్ర ప్రమాదానికి గురై చేయి కోల్పోవడం అత్యంత బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మదనపల్లి పట్టణంలోని ఎంఎల్ఎల్ ఆస్పత్రి సమీపంలో జరుగుతున్న సెల్లార్ నిర్మాణ పనుల్లో భాగంగా పిల్లర్ కాంక్రీటు పనులు చేస్తుండగా, కాంక్రీట్ మిల్లర్ బరువుకు మట్టి దిమ్మెలు ధ్వంసమై అదుపుతప్పి ఆపరేటర్‌పై పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు. ప్రమాదంలో పవన్ కళ్యాణ్ ఎడమ చేయి ఇనుప రాడ్లలో ఇరుక్కుపోయి మోచేయి తెగిపోవడం అత్యంత విషాదకరమన్నారు. తీవ్ర రక్తస్రావంతో బాధితుడిని ముందుగా జిల్లా ఆస్పత్రికి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారని తెలిపారు. జిల్లాలో నిర్మాణ రంగంలో కార్మికుల భద్రతా ప్రమాణాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని సాంబశివ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ ప్రదేశాల్లో భద్రతా చర్యలు, యంత్రాల నిర్వహణ, రక్షణ పరికరాల వినియోగం వంటి అంశాలపై లేబర్ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని విమర్శించారు. లేబర్ శాఖ వెంటనే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణ పనులు చేపడుతున్న యజమాని మానవతా దృక్పథంతో స్పందించి, ప్రమాదానికి గురైన కార్మికునికి పూర్తి వైద్య ఖర్చులు భరించడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రమాదంలో శాశ్వతంగా ఉపాధి కోల్పోయిన కార్మికుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సాంబశివ డిమాండ్ చేశారు.

## హోళగుంద మండల అభివృద్ధికి సహకరించండి

**మంత్రి టీజీ భరత్ ను కోరిన మిక్కిలినేని ప్రసాద్**



**హోళగుంద, మే 26, ప్రజా జ్యోతి న్యూస్:** అభివృద్ధిలో జిల్లాలోనే అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో మారుమూల మండలమైన హోళగుంద మండల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జీ.భరత్ ను ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్,దీప్తి ప్రింటర్స్ సంస్థల యజమాని మిక్కిలినేని వెంకట శివప్రసాద్ కోరారు.మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, ప్రింటింగ్ ప్రెస్ సంఘాల నాయకులు టి జి భరత్ ను కలిసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మారుమూల మండలమైన హోళగుంద మండలం ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, అదేవిధంగా మండలంలో పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జూన్ 10వ తేదీన విజయవాడ పట్టణం నందు ప్రింటింగ్ ప్రెస్ సంఘం ఆధ్వర్యంలో బసవయ్య సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి,జి భరత్ సానుకూలంగా స్పందించి కార్యక్రమం దిగ్విజయం కావడానికి సహకరిస్తానని, అదేవిధంగా మండల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగిందన్నారు.

## జి.కొండూరు మండల క్లస్టర్-6 పరిధిలో ఉన్న టిడిపి నాయకులకు,కార్యకర్తలకు హృదయపూర్వక స్వాగతం......!

**క్లస్టర్-6 ఇన్ ఛార్జ్ అంకేం సురేష్...!!**




**జి.కొండూరు :( మే 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న డిజిటల్ మహా నాడు కార్యక్రమం రెండు రోజులు జి. కొండూరులో వై జంక్షన్ వద్ద ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5గంటల వరకు రెండు రోజులపాటు డిజిటల్ మహానాడు నిర్వహించబడునని క్లస్టర్ -6 ఇన్ ఛార్జ్ అంకేం సురేష్ మంగళవారం పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ -6 పరిధిలో దుగ్గిరా లపాడు, గంగినేని పాలెం, తెల్ల దేవరపాడు, సున్నం పాడు, మునగపాడు, చెరువు మాధవరం, గడ్డమణుగూ, జి.కొం డూరు, పినపాక, కట్టుబడిపాలెం,చెవుటూరు.. తదితర గ్రామాలలో క్లస్టర్ -6 పరిధిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని డిజిటల్ మహానాడు ను విజయవంతం చేయాలని అంకేం సురేష్ కోరారు.

# మైలవరం నియోజకవర్గంలో 79 మందికి రూ.48.88 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు వెల్లడి.**



**జి.కొండూరు :(మే 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన మొత్తం 79 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.48,88,563ల ఆర్థిక సాయం మంజూరు అయినట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. మైలవరం మండలంలో 32 మందికి రూ.17,58,123ల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఇబ్రహీంపట్నం మండలంలో 18 మందికి రూ.15,04,800లు ఆర్థిక సాయం మంజూరైంది. జి.కొండూరు మండలంలో 11 మందికి రూ.6,07,453లు మంజూరయ్యాయి. రెడ్డిగూడెం మండలంలో 11 మందికి రూ.5,85,702లు చెక్కులు ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలంలో 7 గురికి రూ.4,32,485లు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు వైద్య ఖర్చుల రియంబర్స్మెంట్ కింద ఈ సాయం అందించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు వేగంగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. పేద ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం మండలంలో అకాల వర్ష బీభత్సం..!!

బాధితులను ఆదుకుంటామన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు...!!

-జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ కి ఫోన్లో వివరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు..!!

-విపత్తు సమయంలో ప్రజలకు అండగా నిలిచిన వారికి ప్రశంసలు.

-బాధిత కుటుంబాలకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు..!!





**జి.కొండూరు :( మే 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం మండలంలోని మైలవరం, పొందుగల, చంద్రగూడెం, సబ్జపాడు గ్రామాల్లో అకాల వర్షం, ఈదురుగాలుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు – తెలిపారు. ఆయా గ్రామాల్లో దాదాపు 4 గంటలకు పైగా ఆయన మంగళవారం విస్తృతంగా పర్యటించి, బాధిత కుటుంబాలకు భరోసానిచ్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బలమైన ఈదురుగాలుల ధాటికి నాలుగు గ్రామాల్లో పలు రేకుల షెడ్ ఇళ్ళు పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ఇళ్లు కోల్పోయిన పేద కుటుంబాలు నిరాశ్రయులయ్యాయని, తక్షణ సాయం అవసరమని తెలిపారు. ప్రస్తుతం వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల్లో నష్టం ఎన్యుమరేషన్ చేస్తున్నారని వెల్లడించారు. జరిగిన నష్టంపై సమగ్ర నివేదికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. ప్రభుత్వం నుంచి బాధితులందరికీ తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విపత్తులు ఎదురైన సందర్భంలో కూటమి కుటుంబ సభ్యులు ప్రజలకు అండగా నిలబడి సేవలందించారని అభినందించారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అధికార యంత్రాంగం వేగంగా స్పందించాలని ఆదేశించినట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# బే ఆఫ్ బాపట్లకు కొత్త గుర్తింపు

**సూర్యలంకలో టూరిజం**

**హెల్త్ సపోర్ట్ కేంద్రాల ఏర్పాటుకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్**







**బాపట్ల జూన్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ఇకపై ఒకేచోట పర్యాటక సమాచారం, అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. బీచ్ ప్రాంతాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ బే ఆఫ్ బాపట్ల కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం చర్యలు వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ మంగళవారం సూర్యలంకలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.తుఫాన్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న టూరిజం ఆఫీస్, మెడికల్ ఎమర్జెన్సీ సెంటర్ల పనులను పరిశీలించిన కలెక్టర్, ఈ నెల 30 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పర్యాటకులకు అవసరమైన సమాచారం, సహాయం అందించేందుకు ప్రత్యేక టూరిజం హెల్ప్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీచ్ వద్ద అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా మెడికల్ సెంటర్‌ను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద జరుగుతున్న పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులు ఆలస్యమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సూర్యలంకను కుటుంబ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.పర్యటన సందర్భంగా డ్వాక్రా మహిళలు తయారు చేసిన బే ఆఫ్ బాపట్ల క్యాప్‌ను కలెక్టర్ స్వయంగా కొనుగోలు చేసి మహిళా సంఘాలను ప్రోత్సహించారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి ఆనంద్ పాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, పంచాయతీరాజ్ ఈఈ రాజన్ బాబు, ఎంపీడీవో బాబురావు, డీసీహెచ్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు మరణించిన బాధిత కుటుంబాలకు అంకెం సురేష్ 5 వేల రూపాయల ఆర్థిక చేయూత..!!



**జి.కొండూరు :(మే 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన బత్తుల దుర్గయ్య, వడదెబ్బ వలన మరణించగా బాధిత కుటుంబాన్ని మైలవరం నియోజకవర్గ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ మరియు తెలుగు యువత తదితరులు పరామర్శించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో 5 వేల రూపాయలను ఆర్థిక చేయూతను అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరరావు (బుల్లి),యూనిట్ ఇన్ ఛార్జ్,బెజవాడ గణపతి,బత్తుల శంకర్ పలువురు తెలుగు యువత,తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సెలవు: జూన్ 5కు పదో తరగతి 'ఇంగ్లీషు' సప్లిమెంటరీ పరీక్ష వాయిదా

**హోళగుంద, మే 26, ప్రజా జ్యోతి న్యూస్ –** ఈ నెల 28వ తేదీన జరగాల్సిన పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరి ఇంగ్లీషు పరీక్ష బక్రీద్ పండుగను పురస్కరించుకుని వాయిదా పడినట్లు హోళగుంద మండల విద్యాశాఖాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28వ తేదీన బక్రీద్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ నెల 28న జరగాల్సిన ఇంగ్లీషు పరీక్షను జూన్ 5వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించారు.ఈ మార్పును హోళగుంద మండల పరిధిలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించి, సహకరించవలసిందిగా అధికారులు కోరారు. పరీక్షా కేంద్రాలు, సమయాల్లో ఎలాంటి మార్పు ఉండదని, కేవలం తేదీ మాత్రమే మారినట్లు స్పష్టం చేశారు.

## గేర్ మారుస్తాం!..జనసేనపార్టీ కోసం పనిచేస్తాం!..

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం మే26(ప్రజాజ్యోతి ప్రతినిధి)** గేర్ మారుస్తాం,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో, జనసేన పార్టీ,నెంబర్ వన్,స్థానంలో నిలిపేందుకు, ఆహోర్నిశలు శ్రమిస్తామని, ఈఫోటోచూస్తే మీకే అర్థంమౌతుంది.జనసేనపార్టీని,నమ్మి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆశయసాధన కోసం,జనసేన పార్టీ,విస్తరణదిశగా నిరంతరం పనిచేస్తున్నామని జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు, ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు, జనసేన పార్టీ వీరమహిళ బాగుల ప్రమీల రాణి,పేర్కొన్నారు. మంగళ వారం రాజమహేంద్రవరం, షెల్టన్ హోట ల్లో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు,జిల్లా మంత్రి ముఖ్య అధితులుగా హాజరయ్యారు.దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతీకార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఆదర్శంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ప్రతీ కుటుంబంతో జనసేన పార్టీకి అనుబంధం ఉందని చెప్పారు. ఆ సంబంధాల మెరుకై నడుంబిగించి పనిచేయాల్సిన అవరం ఉందని వివరించారు. రాజమహేంద్రవరం షెల్టన్ హోటల్లో జరిగిన సమావేశంలో తీసుకున్న ప్రతీనిర్ణయాన్నిప్రజల్లోకి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంలోహుండీల లెక్కింపులి



**నంద్యాల (శ్రీశైలం) ప్రజాజ్యోతి:మే=26** ఈ రోజు (26.05.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,28,37,281/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (23.04.2026 నుండి 25.05.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 96 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 780 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 321 - యుఎస్ఏ డాలర్లు, 20 యు.ఏ.ఇ దిర్హామ్స్, 2- సింగపూర్ డాలర్లు, 25 -- ఇంగ్లాండు పౌండ్స్ , 14-- మలేషియా రింగిట్స్ , 35-- ఆస్ట్రేలియా డాలర్లు, 1 -- కువైట్ దీనార్, 105 -- కెనడా డాలర్లు, 200 -- ఓమన్ బైసాలు, 5 -- కత్తారు రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని కూడా పాల్గొన్నారు. అదేవిధంగా పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు. (కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు)శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ

# “సమాచార హక్కు చట్టం-2005 ప్రజల వజ్రాయుధం

**దాన్ని అడ్డుకునే అధికారులపై చట్టపరమైన పోరాటం కొనసాగిస్తాం”:**

**ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎం ఓ మంజునాథ్**



**కళ్యాణదుర్గం, మే 26:(ప్రజా జ్యోతి)** అనంతపురం జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం--2005 అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం, ప్రజలకు సమాచారం ఇవ్వకుండా అధికారుల తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, “(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్” సంస్థ జిల్లా అధ్యక్షులు ఎం ఓ మంజునాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రతి పౌరుడికి సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందని, ఆ హక్కును రక్షించేందుకే సమాచార హక్కు చట్టం--2005 అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని గ్రామ స్థాయి నుండి మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల వరకు ప్రతి సామాన్యుడికి చేరవేయడం “(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్” సంస్థ యొక్క అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. సెక్షన్ 6(1) ప్రకారం భారతదేశంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద సమాచారం కోరే పూర్తి హక్కు ఉందని, సెక్షన్ 6(2) ప్రకారం “మీకు ఈ సమాచారం ఎందుకు కావాలి?” అని ప్రశ్నించే అధికారం ఏ అధికారికీ లేదన్నారు. ప్రజలు అడిగే సమాచారం ప్రజల హక్కు తప్పా? అధికారుల వ్యక్తిగత ఆస్తి కాదని పేర్కొన్నారు. అలాగే సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలోపు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని, వ్యక్తి జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం అయితే 48 గంటలలోపు ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని తెలిపారు. అయినప్పటికీ అనేక శాఖల అధికారులు కావాలనే సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేయడం, ప్రజలను బెదిరించడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. సెక్షన్ 2(జె )(ఐ) ప్రకారం ప్రజలకు ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేసే హక్కు ఉందని, సెక్షన్ 2(జె)(ఐఐ) ప్రకారం ధృవీకరించిన పత్రాల ప్రతులను పొందే హక్కు ఉందన్నారు. ప్రతి పేజీని అధికారులు సంతకం చేసి ధృవీకరించి ఇవ్వాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. అలాగే సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు స్వచ్ఛందంగా కీలక సమాచారాన్ని ప్రజలకు వెల్లడించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేసే అధికారులపై సెక్షన్ 20 ప్రకారం రోజుకు రూ.250 చొప్పున గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చని, అవసరమైతే శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలకు కూడా రాష్ట్ర సమాచార కమిషన్ సిఫారసు చేయగలదని హెచ్చరించారు. సమాచారం ఇవ్వని పక్షంలో ప్రజలు మొదటి అప్పీల్ చేయాలని, అక్కడ న్యాయం జరగకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించి రెండో అప్పీల్ ద్వారా న్యాయం పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు, అధికారులు సేవకులే తప్ప చట్టాలకు అతీతులు కాదని స్పష్టం చేశారు. చివరగా ఆయన మాట్లాడుతూ ---“చట్టం ఎవరికి చుట్టం కాదు... సమాచారం అడగడం ప్రజల హక్కు, సమాచారం ఇవ్వడం అధికారుల విధి. ప్రజల హక్కులను అడ్డుకునే వారిపై చట్టబద్ధ పోరాటం మరింత ఉధృతం చేస్తాము” అని తెలిపారు.

# మహానాడు పసుపు పండుగకు తరలిరండి!..





**ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో!..**

**మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం!..**

**క్లస్టర్ ఇంచార్జీ,జడ్పీ.టి.సి వాళ్ల రంగారెడ్డి**

**వి.ఆర్.పురం,మే26(ప్రజాజ్యోతి ప్రతినిధి)** మహానాడు పసుపు పండుగకు తెలుగుదేశం పార్టీ,కార్యకర్తలు,అభిమానులు,మహిళలు,భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని క్లస్టర్ ఇంచార్జీ, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, పిలుపునిచ్చారు. మంగళవారం,తెలుగుదేశంపార్టీ జాతీయఅధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు,నారా లోకేష్,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, పల్లా శ్రీనివాస్ రావు,ఆదేశాల మేరకు మరియు రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఛైర్ పర్సన్ మిరియాల శిరిషదేవి భాస్కర్,సూచనల మేరకు మరియు బొర్రా నరేష్ కుమార్, వరరామచంద్రాపురం, మండల అధ్యక్షుల పర్యవేక్షణలో, వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి గ్రామంలో స్థానిక ఏ.ఎస్.డి.ఎస్,కార్యాలయంలో,క్లస్టర్ ఇంచార్జీ,వాళ్ళ రంగా రెడ్డి, అధ్యక్షతన ఈ నెల అనగా మే 27,28 తేదీలలో హైబ్రిడ్ మోడ్ వర్చువల్ పద్ధతిలోఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు రోజులు పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడును,ఎల్.ఈ.డి!స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం మరియు పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు,¬ క.ఎస్.ఎస్, సభ్యులు బూత్ ఇంచార్జ్ కో ఇన్చార్జ్ లు యూనిట్ ,కోయూనిట్ ఇన్చార్జిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిలు మహిళలు, మహిళా సంఘాల కార్యకర్తలు, ఇతర అనుబంధ సభ్యులు ,తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే పండుగ అయిన ఈ మహానాడు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,విజ్ఞప్తి చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు చొక్కా ధరించి సభ్యత్వకార్డు కూడాతీసుకొని రాగలరని, సూచించారు. ఈ సమావేశంలో మండల నాయకత్వం మొత్తం పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మండలంలోని పంచాయతీలకు చెత్త సేకరణ ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్







**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి మే 25 :** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మెలియాపుట్టి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.“స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామాల పరిశుభ్రత పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంట గంటకు విద్యుత్ సరపరలో అంతరయం





**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలో గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీంతో వినియోగదారులు అసహనానికి గురవుతున్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో 40 డిగ్రీలకు పైన దాటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలు దాటిన తర్వాత రోడ్లు బోసిపోతున్నాయి. ఎండకు భయపడి వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థలను మధ్యాహ్నం మూసి వేస్తున్నారు. ఇంటికే పరిమితం అవుతున్నారు. ఈ సమయంలో ఉపశమనం పొందుదాం అనుకునే లోపు విద్యుత్ కోతలు భయపెడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళలో వినియోగదారులు నరకయాతన చవిచూస్తున్నారు. గంట గంటకు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందిగా మారిన వేదాంత వాహనాలు : గచ్చకాయల పోర గ్రామ సమీపంలో చమురు,సహజవాయువు వెలికితీతలో భాగంగా ప్రైవేట్ ఆయిల్ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. ఎందుకు అవసరమైన సామాగ్రి భారీ వాహనాల ద్వారా రవాణా జరుగుతుంది. ఈ వాహనాలు మండల కేంద్రమైన కాట్రేనికోన నుండి గచ్చకాయల పోర వైపు వెళ్తున్నాయి. ఈ సమయంలో వాహనాల వల్ల సర్వీసు వైర్లు తెగి పడుతున్నాయి. విద్యుత్తు తీగలు ఒకదానిని ఒకటి తగులుకొని ట్రిప్ అవుతుంది. సోమవారం రాత్రి గచ్చకాయలు పోరయువకులు ఈ వాహనాలను అడ్డుకున్నారు. సరఫరాకు సంబంధించి కంప్లైంట్ దొరకడం లేదు అంటూ సిబ్బంది కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 8 గంట లు నుండి వేట్లపాలెం, సత్తమ్మ చెట్టు, రాజానగరం, కాపులపాలెం, నాగపట్నం, మర్రి చెట్టు కాలనీ, గచ్చ కాయలపోర, చిర్ర యానం గ్రామాలు అంధకారం లో ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఆయిల్ కంపెనీ వాహనాలు ప్రయాణం చేసేటప్పుడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం లో విద్యార్థులకు విజ్ఞాన అంశాల బోధన.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. మే 26..జిన్నూరు** శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం విద్యార్థులకు పలు విజ్ఞాన అంశాలు బోధించారు. ఉపాధ్యాయులు తాళాబత్తుల వెంకటేశ్వరరావు విద్యార్థులకు జాతీయ అంతర్జాతీయ రాష్ట్రాల పరిపాలనాపరమైన భౌగోళిక పరమైన అంశాను వివరించారు. అమెరికా ఇరాన్ మధ్య జరిగిన యుద్ధ ప్రభావంకు సంబంధించిన విషయములువివరించగా విద్యార్థులు ఆసక్తికరంగా విన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కె మోహన రాణి వాలంటీర్ బందారు వెంకటరమణ గ్రంథపాలకురాలు బత్తుల జోగారత్నం విద్యార్థులకు నీతి కథలు, యోగా ఆవశ్యకత పుస్తక పఠనం వలన ఉపయోగాలు వంటి అంశాలను వివరించారు.ద

## నంద్యాల ట్రాఫిక్ పోలీసులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కొరకు వేసవి కిట్లు పంపెనీ

**నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్**






**నంద్యాల:మే=26** ప్రజాజ్యోతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి తీవ్రత రోజురో జుకూ పెరిగిపోతోంది.తీవ్రమైన ఎండ వేడిమి లోనూ రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణకై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ హరీష్ కుమార్ గుప్తా గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నేడు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసు లకు ఎండ వేడి నుండి కాపాడుకు నేందు కు అవసరమైన రక్షణ సామాగ్రిని పంపి ణీ చేశారు. ట్రాఫిక్ సిబ్బందికి కింది రక్షణ వస్తువులు అందించడం జరిగింది. యూవీ ప్రొటెక్షన్ గాగుల్స్ --- సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కళ్ళను కాపాడేందుకు. క్యాప్స్ --- తల మీద నేరుగా పడే ఎండ వేడిమిని నివారించేందుకు...వాటర్ బాటిల్స్ --- నిరంతరం నీళ్ళు తాగుతూ డీహైడ్రేషన్‌ను అడ్డుకునేందుకు... ఫేస్ మాస్కులు --- వాహనాల నుండి వెలువడే ధూళి, కాలుష్యం నుండి శ్వాసవ్యవస్థను రక్షించుకునేందుకు.... ఈ సంధర్భంగా ఎస్పీ గారు ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమం గురించి ముందుగా తెలుసుకోవడంతో పాటు, నంద్యాల పట్టణ కేంద్రంలో వివిధ ప్రధాన కూడలలో వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీయడం జరిగింది. తీవ్రమైన ఎండల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య విషయంలో ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని అది సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది అనంతరం వారికి వేసవి రక్షణ కిట్లను అందజేస్తూ విధుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎఎస్ పి శ్రీమతి ఎం. జావళి ఐపిఎస్ పాల్గొని సిబ్బందికి వస్తువులను అందజేస్తూ వారి సేవలను అభినందించారు.

## చూన్నం బట్టి పరిసర ప్రాంతాల్లో ప్రధాన రోడ్డులను శుభ్రపరిచిన -మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి



**ఎమ్మిగనూరు మే 26(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్ -- ఒక రాష్ట్రం, ఒక పరిశుభ్రత లక్ష్యం” కార్యక్రమాన్ని పట్టణంలోని చూన్నంబట్టి వీధులలో , స్వీపింగ్ చేసి కాలువ పూడికలు తీసి ప్రత్యేక శుభ్రత చర్యలను చేపట్టి పరిశుభ్రం చేసి మున్సిపల్ వాహనానికి అందించి చెత్తను తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డి ఈ లు నీరజ, రాజు నాయక్ ,ఏ ఈ శ్రీకాంత్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సీఎమ్ఓ జయవర్ధన్, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు పొదుపు గ్రూప్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన ఎమ్మిగనూరు మరియు ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ప్రజలు చెత్తను నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే వేయాలని, తడి--పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు. సున్నం బట్టి రోడ్డు ఇరువైపులా ఉన్నటువంటి దుకాణదారులతో మాట్లాడుతూ ప్రతి దుకాణం నుండి వచ్చే చెత్తను తడి పొడిగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించి, దానికి ప్రత్యామ్నాయమైన వాటిని వినియోగించాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడితే జరిమానాలు విధించబడతాయని తెలియజేశారు, సున్నం బట్టి రోడ్డు ఇరువైపులా చాలా రోజుల నుండి ఉన్నటువంటి పేరుకుపోయినటువంటి చెత్తను శుభ్రపరచి చెత్తను తరలించడం జరిగింది. ఈ కార్యక్రమం మొదటి వారంలో భాగంగా ప్రధాన రహదారులు, జంక్షన్లు, రోడ్డు పక్క ప్రాంతాలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.“ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమం ద్వారా పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య





**ఎమ్మిగనూరు మే 26(ప్రజా జ్యోతి ):** గాజులదిన్నె ప్రాజెక్ట్ వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో గోనెగండ్ల పోలీసులు వారిని మార్గమధ్యలో అడ్డుకున్నారు. పోలీసులతో కొద్దిసేపు వాదన అనంతరం సిపిఐ బృందం వారిని దాటుకుని ప్రాజెక్టు వద్దకు చేరుకుని క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిస్థితిపై సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1 టీఎంసీ మేర పెంచేందుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ, కాంట్రాక్టు సంస్థ మధ్యలోనే పనులను నిలిపివేసింది ఆయన ఆరోపించారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పనులు ముందుకు సాగకపోవడం, కనీసం ఈ ప్రాజెక్టుపై ఎవరూ దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో గట్టుకు పగుళ్లు ఏర్పడ్డాయని, పూర్తి స్థాయిలో గేట్లు అమర్చకపోవడంతో అవి సరిగ్గా పనిచేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలంలో ప్రాజెక్టులోకి నీరు చేరితే బలహీనంగా ఉన్న గట్టు, పనిచేయని గేట్ల కారణంగా భారీ ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని హెచ్చరించారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పెరగకముందే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనితో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన ముంపు రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి ప్రాజెక్టు భద్రతపై తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ, దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మూగజీవాల అక్రమ రవాణాపై బాపట్ల పోలీసుల కఠిన చర్యలు

**మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపుల పై స్పెషల్ డ్రైవ్, 30 బృందాలతో పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు**



**బాపట్ల మే 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బక్రీద్ పండుగ సందర్భంగా బాపట్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. జిల్లాలోని ప్రధాన రహదారులు, టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టులు, గ్రామీణ మార్గాల్లో పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వాహనాలను ఆపి పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చట్టవిరుద్ధంగా పశువులను తరలించడం, అనుమతులు లేకుండా వధింపులకు పాల్పడడం, జంతు హింసకు కారణమయ్యే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పోలీస్, పశుసంవర్ధక, రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా 26 ప్రత్యేక బృందాలు, 4 క్విక్ రియాక్షన్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. ప్రతి మండలంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అదే సమయంలో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని గొడవలకు, భౌతిక దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరగాలనే ఉద్దేశంతో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గోవధ, పశువుల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే డయల్-112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం

## ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్






**వి ప్రసాద్** శ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఈరోజు గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్సార్ సీపీ అధినేత శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు S.I.R' (Special Intensive Revision స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది పెద్దఅమిరం పార్టీ కార్యాలయం లో జరుగుచున్న SIR కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎల్ నరసింహరాజు గారి ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA) మరియు ప్రజాప్రతినిధులకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు లినరసా పురం పార్లమెంట్ పరిశీలికులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళికృష్ణంరాజు మీాజ కావూరు శ్రీనివాస్ ,నరసాపురం పార్లమెంట్ సమన్వ యకర్త గూడూరు ఉమా బాల,నరసాపురం జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ లియనమల నాగర్జున యాదవ్ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు డివిడి ప్రసాద్ , నియోజవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు గోపిశెట్టి సుబ్బారావు , జిల్లా SIR కార్యక్రమ పరిశీలకులు కామన నాగేశ్వరావు పడాల కిషోర్ రెడ్డి గారు ఉండి మండల అధ్యక్షులు ఆంజనేయరాజు, ఆకివీడు మున్సి పల్ చైర్మన్ జామి హైమవతి ,జెడ్పీటీసీ ఆకివీడు వేగేసిన వెంకటరాజు , ఉండి జెడ్పీటీసీ రణస్థలు మహంకాళీ , ఉండి ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు ,ఆకివీడు మండల అధ్యశులు అంబటి రమేష్ ,సీతారామయ్య ,పాలకోడేరు మండల అధ్యక్షులు పాపారావు గారు మరియు బి ఎల్ ఏ లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## బార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య.....

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రాజారెడ్డి....



**చాగలమర్రి , మే 26( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**తన భార్య కాపురానికి రాలేదని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నాగేంద్ర (33) గత ఐదు సంవత్సరాల క్రితం కడప జిల్లా ముద్దనూరు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామానికి చెందిన నిర్మలతో వివాహం అయింది. ఇటీవల నాగేంద్ర మద్యం తాగి వేధిస్తున్నాడని అతని భార్య నిర్మల గత నెలన్నర క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. ఎన్ని సార్లు అడిగిన నిర్మల సంసారానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఇంటిలోని ఫ్యాన్ కొక్కికి ఉరి వేసుకొని మృతి చెందాడు. గమనించిన స్థానికులు కేరళ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజారెడ్డి వైద్యశాలకు చేరుకొని విచారణ జరిపి కుటుంబికుల కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి ఇద్దరు సంతానం కలరు.

## పాతపట్నం లో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు గారి సూచనల మేరకు పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయం పైన శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఎగుంవేశారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ శ్రేణులు సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## మామిడిపల్లి గ్రామ దేవత ఉత్సవాలకు20,000/- వేలు రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.







**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** నియోజకవర్గం, పాతపట్నం మండలం మామిడిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గమ్మ మరియు సుందరమ్మ గ్రామ దేవత ఉత్సవాల లో పాల్గొన్న పాతపట్నం శాసనస భ్యులు మామిడి గోవిం దరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిం చారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు 20,000/- వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నాయకుడు బైరిసింగి దినకర్ పరామర్శించిన ఎమ్మెల్యే ...



**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి మే 26 :**అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నాయకుడు బైరిసింగి దినకర్ పరామర్శించిన ఎమ్మెల్యే ... పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు పాతపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా దినకర్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు మండల నాయకులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల ఇబ్బందులను పరిష్కరించాలి

**ఒకరోజు రెండు సార్లు ఫోటోలు తీసే విధానం నిలిపివేయాలి.**

**ఉపాధి పనులను రైతులకు అనుసంధానంచేసి ఉపయోగకరమైన పనులు చేపట్టాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి**

**రామాపురం మే 26 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రాచపల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం అమలు చేస్తున్న కొన్ని నిబంధనలు కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉపాధి పనులు సాధారణ పద్ధతిలో సాగేవని, కూలీలు పనిప్రదేశానికి వెళ్లి రోజంతా పనిచేసి సాయంత్రం హాజరు నమోదు చేసుకునేవారని తెలిపారు. కానీ ప్రస్తుతం ఉదయం, మధ్యాహ్నం అంటూ రెండు సార్లు ఫోటోలుతీసే విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారని, ఇది గ్రామీణ కూలీలకు ఇబ్బందిగా మారిందన్నారు. ముఖ్యంగా పనిప్రాంతం గ్రామానికి దూరంగా ఉన్నప్పుడు ఈ విధానం మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. రాచపల్లి గ్రామం నుంచి పని ప్రదేశానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. కూలీలు ఎక్కువగా టూవీలర్లపై లేదా ఇతర వాహనాలపై వెళ్లి రావాల్సి వస్తోందని, పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరల నేపథ్యంలో ఇది ఆర్థిక భారం అవుతోందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.200 కూలి మొత్తం



ప్రయాణ ఖర్చులకే సరిపోతుందని, కూలీలకు మిగిలేది చాలా తక్కువగా ఉంటోందని చెప్పారు. ఉపాధి హామీ పథకం అసలు లక్ష్యం గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, రైతులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించడం అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పనుల ఎంపికలో సరైన ప్రణాళిక లేకపోవడంతో రైతులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోతోందన్నారు. చెరువుల పూడికతీత, కాలువల శుభ్రపరిచే పనులు, వ్యవసాయ భూములకు నీటి సౌకర్యాలు కల్పించే పనులు, మట్టి సంరక్షణ పనులు వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానంచేస్తే రైతులకు మేలు జరుగుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని తెలిపారు. కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని వెంటనే రద్దుచేసి, ఒకసారి మాత్రమే హాజరు నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కూలీలకు తగిన కూలి చెల్లించి, పని ప్రదేశాలకు రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు, రైతు సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేడంగిలో జరిగే క్లస్టర్ స్థాయి టీడీపీ మహానాడును జయప్రదం చేయండి. ట్రా

**క్లస్టర్ ఇన్ ఛార్జ్ జి సూర్యనారాయణ రాజు.**



పాలకొల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం.మే 26. తెలుగుదేశం పార్టీ ఈనెల 27 28 తేదీలలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో పోడూరు మండలం లోని 1వ క్లస్టర్ స్థాయిలో వేడంగి కెనాల్ రోడ్ లో నిర్వహిస్తున్న మహానాడు ను పోడూరు మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల సేవా మిత్రలు, సాధికార మిత్రలు ఆహ్వానిత టీడీపీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని క్లస్టర్ ఇన్చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు అన్నారు. టిడిపి మండల కమిటీ సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మంగళవారం వేడంగిలో నిర్వహించే మహానాడు ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. 27, 28 తేదీలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ప్రాంగణమంతా పసుపు మయం కావాలని ఆహ్వానితులు టీడీపీ నాయకులు మహానాడు ప్రాంగణాన్ని పశువుమయం చేయాలని ఆయన అన్నారు రాష్ట్ర స్థాయిలో జరిగే మహానాడు సంబంధించిన సభా ప్రాంగణంలో లైవ్ లో తిలకంచ వచ్చునన్నారు. మండల టిడిపి కార్యదర్శి శీలం వాసు సమన్వయ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు పి రామభద్ర రాజు కె ఎస్ ఎన్ రాజు దేవళ్ల ప్రసాద్ దాసరి రత్నరాజు గిరిగి గోపాలకృష్ణ నైగాపుల శ్రీను యళ్లమెల్లి వెంకట్రావు బొళిశెట్టి మంగయ్య నాయుడు కుక్కల సత్యనారాయణ కుక్కల మునీంద్రరావు దూబా వెంకటేశ్వరరావు యర్రంశెట్టి చంద్రశేఖర్ కొండేటి ప్రసాద్ కొల్లు వెంకట్రావు పొన్నమండ చింతరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న వారిలో ఉన్నారు.

# కాకినాడలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

--26 మంది వాహనదారులపై కేసులు నమోదు

--10 మందికి జైలు,16 మందికి జరిమానా

కాకినాడ జిల్లా మే 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ట్రాఫిక్ 1, 2 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో మొత్తం కేసులపై కోర్టు శిక్షలు విధించింది. 10 మందికి జైలు శిక్ష విధించగా,ఒకరికి 5 రోజులు,ఇద్దరికి 3 రోజులు, నలుగురికి 2 రోజులు,ముగ్గురికి 1 రోజు చొప్పున జైలు శిక్ష ఖరారైంది. మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1.60



లక్షల జరిమానా విధించారు. ట్రాఫిక్ 1 పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు,ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపిన ఎస్ ఐ లోకేష్ కుమార్.

**కంబదూరు, మే 26 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్న కంబదూరు ఎస్సై లోకేష్ కుమార్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల కంబదూరు పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం పేకాట, దొంగతనాలు, నాటు సారాయి అమ్మకాలు వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా తన సిబ్బందితో కలిసి నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రాత్రిపూట గస్తీలు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పించడంలో ముందుంటున్నారు. ఏ గ్రామానికి ఎప్పుడు తనిఖీలకు వస్తారో తెలియని పరిస్థితి ఉండడంతో అక్రమాలకు పాల్పడేవారిలో భయం నెలకొంది. ఇటీవల పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పలువురిని అరెస్ట్ చేయడం, నాటు సారాయి



విక్రయాలపై చర్యలు తీసుకోవడం వంటి చర్యలతో మండల ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగింది. ప్రజలకు అనుకూలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై లోకేష్ కుమార్‌కు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2026 ముందస్తు సన్నాహక చర్యలను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**మదనపల్లి, మే 26 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ–2026 ముందస్తు సన్నాహక చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్--2026) కార్యక్రమానికి సంబంధించి చేపడుతున్న సన్నాహక చర్యలపై మంగళవారం సాయంత్రం విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారులు (ఈ ఆర్ వో ఎస్), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ ఎస్), బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓస్) నియామకం, శిక్షణ కార్యక్రమాలు, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమరేషన్ ఫారాల ముద్రణ మరియు పంపిణీ, బి ఎల్ ఓకిట్ల అందజేత, బి ఎల్ ఓ లకు గౌరవ వేతనాల చెల్లింపు తదితర అంశాలపై చర్చించారు. అలాగే వాలంటీర్ల నియామకం, హెల్ప్‌డెస్కుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై జిల్లాల వారీగా పురోగతిని సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వీసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సవరణ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, నియోజకవర్గ ఈఆర్వోలు, సంబంధిత రెవెన్యూ మరియు ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పెద శంకర్లపూడిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో “సాగుకు సమాయత్తం”

**--పంట అవశేషాలు కాల్చొద్దు**

**--ఎల్‌నినో ప్రభావంతో త్వరిత సాగుకు సూచనలు**

**--పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి**

**--వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలి**

**--ఏవో జోకా అమృత**

**కాకినాడ జిల్లా మే 26( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామంలో మంగళవారం “సాగుకు సమాయత్తం” కార్యక్రమాన్ని ఏవో జోకా అమృత నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగు,వర్షాభావ పరిస్థితులు,పంట బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో జోకా అమృత మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా త్వరగా నాట్లు వేసుకోవాలని సూచించారు. అలాగే స్వల్పకాలిక వరి రకాలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూమిలోని పోషకాలు తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడులు



దెబ్బతింటాయని,వాతావరణ కాలుష్యం పెరుగుతుందని రైతులకు వివరించారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను కాల్చవద్దని సూచించారు. అలాగే రైతులు సార్వా సాగు పూర్తయ్యిన వెంటనే తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని ఏవో జోకా అమృత తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో పంట బీమా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న లక్ష్మీపురం ఆటో డ్రైవర్ యూనియన్!

**అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం**

**రూ. 6,000 నగదు అందజేసిన ఆటో కార్మికులు**



**ఎటపాక, మే 26 (ప్రజాజ్యోతి):** కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని లక్ష్మీపురం ఆటో డ్రైవర్ల యూనియన్ మరోసారి నిరూపించింది. ప్రమాదవశాత్తూ ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డ ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి గ్రామంలో జాతీయ రహదారి (ఎన్.హెచ్ 30) పక్కన నివాసముంటున్న గుండి రాజమ్మ ఇల్లు మూడు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. సర్వస్వం కోల్పోయి ఆ నిరుపేదరాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీపురం ఆటో యూనియన్ డ్రైవర్లు తక్షణమే స్పందించారు. ఆమె కుటుంబానికి ధైర్యం చెబుతూ, తమ వంతు సామాజిక బాధ్యతగా యూనియన్ సభ్యులంతా కలిసి సేకరించిన రూ. 6,000 (ఆరు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మంగళవారం బాధితురాలికి అందజేశారు. రోజువారీ కూలీ చేసుకునే ఆటో డ్రైవర్లు, తాము కష్టపడి సంపాదించిన డబ్బు నుండి తోటివారిని ఆదుకోవడానికి ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆటో కార్మికుల మానవత్వాన్ని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లు మొల సతీష్, కొత్తపల్లి వెంకటరత్నం, గల్లా శివ, మడకం రాజు, బుద్ధుల శ్రీను, తుఫాన్ సురేష్, రామరాజు సురేష్‌లతో పాటు పలువురు గ్రామ పెద్దలు, ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**మండల కన్వీనర్ అసుండి శ్రీధర్**

**మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి** హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి న్యూస్ మే,26 :-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు నారా లోకేష్ ,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలంలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ అసుండి శ్రీధర్, మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి, బేవినహాల్ సుధాకర్, చింతకుంట సొసైటీ చైర్మన్ గుళ్యం ప్రకాష్, పర్యవేక్షణలో హాలహర్వి ఎస్ జె వి పి ప్రైవేట్ స్కూల్ పెట్రోల్ బంక్ దగ్గర మే 27, 28 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హైబ్రిడ్ వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడు సమావేశాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ సభ్యులు, కెఎస్ఎస్ సభ్యులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కో ఇన్‌చార్జ్‌లు, యూనిట్ మరియు కో-యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మహానాడును విజయవంతం చేయాలని కోరారు..పార్టీ నాయకులు, కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి సభ్యత్వ కార్డులతో రావాలని సూచించారు. రెండు రోజుల పాటు భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మహానాడు వేదిక వద్ద మై టిడిపి యాప్‌లో హాజరు నమోదు చేసుకోవాలని కోరారు.

# మహానాడు పసుపు పండుగకు తరలిరండి

**మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**పిలుపునిచ్చిన కూనవరం మండల క్లస్టర్ ఇన్‌చార్జ్**

**లమోసం రాము, షేక్ రసూల్**

**కూనవరం, మే 26 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు నారా లోకేష్ బాబు ,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి భాస్కర్ సూచనలతో కూనవరం మండలంలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మోసం రాము, షేక్ రసూల్ తెలిపారు. కూనవరం మండల అధ్యక్షులు ఎడమల్లి భాస్కరరావు పర్యవేక్షణలో టేకులబోరు గ్రామంలోని భాస్కర టాకీస్‌లో మే 27, 28 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హైబ్రిడ్ వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడు సమావేశాలను ఎల్‌ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ సభ్యులు, కెఎస్ఎస్ సభ్యులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కో ఇన్‌చార్జ్‌లు, యూనిట్ మరియు కో-యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మహానాడును విజయవంతం చేయాలని కోరారు..పార్టీ నాయకులు, కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి సభ్యత్వ కార్డులతో రావాలని సూచించారు. రెండు రోజుల పాటు భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మహానాడు వేదిక వద్ద మై టిడిపి యాప్‌లో హాజరు నమోదు చేసుకోవాలని కోరారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. కార్యక్రమ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, భోజన కమిటీ, పర్యవేక్షణ కమిటీ, మహిళా కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.





# ఆస్తి కోసం ఘోరం సవతి తల్లిని వేటకొడవలితో నరికి చంపిన కొడుకులు,మొదటి భార్య అరెస్ట్

**హోళగుంద, మే 26, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆస్తి వివాదం ఒక ప్రాణాన్ని బలిగొంది. పొలం మొత్తం తమకే కావాలనే కక్షతో సవతి తల్లిని వేటకొడవలితో నరికి చంపిన ఇద్దరు కొడుకులను, వారికి సహకరించిన మొదటి భార్యను హోళగుంద పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హోళగుంద మండలం సులువాయి గ్రామానికి చెందిన హరిజన గాదిలింగప్పకు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య హరిజన మల్లమ్మకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుర్లు కాగా, రెండవ భార్య హరిజన యల్లమ్మ (45)కు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. గాదిలింగప్ప పేరు మీద 4 1/2 ఎకరాల పొలం ఉంది. ఈ పొలం విషయంలో మొదటి భార్య మల్లమ్మ, ఆమె కొడుకులు సన్న గాదిలింగ, శేకన్నలు తరచూ గాదిలింగప్ప, యల్లమ్మలతో గొడవపడుతుండేవారు. గ్రామంలో పలుమార్లు పంచాయితీ కూడా జరిగింది. అందులో మొదటి భార్యకు 2 ఎకరాల పొలం ఇస్తానని గాదిలింగప్ప చెప్పినప్పటికీ, వారు వినకుండా మొత్తం పొలం తమకే కావాలని మొండికేసారు.గాదిలింగప్ప, యల్లమ్మలను చంపితేనే ఆస్తి మొత్తం తమకు వస్తుందని మొదటి భార్య, ఆమె కొడుకులు పథకం వేశారు.ఈ క్రమంలోనే మే 21వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో నిందితుడు శేకన్న వేటకొడవలితో యల్లమ్మపై విచక్షణారహితంగా దాడి చేసి,



నరికి చంపాడు. బలమైన రక్త గాయాలు కావడంతో యల్లమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దీనిపై మృతురాలి కూతురు గుండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హోళగుంద పోలీస్ స్టేషన్‌లో కేసు (జతీ. చీశీ. 33/2026 ఖ/ం 103(1), 49 తీ/ష 3(5) దీచీూ) నమోదైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, మే 26వ తేదీ మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో ఆలూరు నుండి ఎల్లార్తికి వెళ్లే దారిలో అరికెర క్రాస్ దగ్గర నిందితులైన 1) హరిజన శేకన్న, 2) హరిజన మల్లమ్మ, 3) హరిజన చిన్న గాదిలింగలను అరెస్టు చేశారు.వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన వేటకొడవలితో పాటు, శేకన్న ధరించిన రక్తపు మరకలు ఉన్న బట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# సి.ఎన్.జి గ్యాస్ పై థింక్ గ్యాస్ సంస్థ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన

**గుంతకల్లు మే 26 (ప్రజా జ్యోతి):** పెరుగుతున్న పెట్రోల్ మరియు డీజిల్ ధరలు మరియు పర్యావరణ దృశ్య సి.ఎన్.జి గ్యాస్ వాడకం, దాని ప్రయోజనాలు, మరియు భద్రతా ప్రమాణాల పై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు 'థింక్ గ్యాస్' సంస్థ ప్రతినిధు లు సందీప్, అనుపమ్ మోహన్ మంగళవారం గుంతకల్లు పట్టణంలో వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా థింక్ గ్యాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వాహన కాలుష్యాన్ని తగ్గించడంలో మరియు ఇంధన ఖర్చులను ఆదా చేయడంలో సిఎన్.జి కీలక పాత్ర పోషిస్తుంది. మెరుగైన ఇంజిన్ ఆరోగ్యం: సిఎన్.జి వాడటం వల్ల ఇంజిన్ పనితీరు మెరుగుపడు తుందని, పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే సిఎన్.జి చాలా సరసమైనది మరియు వాహనాల మైలేజీని పెంచుతుంది. సిఎన్‌జి ఇంధన వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, వాహనాల్లో సిఎన్‌జి కిట్ల అమరిక మరియు కంపెనీ అందిస్తున్న పొదుపు పథకాల గురించి వారు అవగాహన కల్పించా రు. పెట్రోల్ వాహన యజమా నులు తమ వాహనాలను అధీకృత రెట్రోఫిట్‌మెంట్ సెంటర్ల ద్వారా సిఎన్‌జిగా మార్చుకు నేలా ప్రోత్సహించ డమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సిఎన్‌జి వాడటం వల్ల ఇంధన ఖర్చు లు ఎలా తగ్గుతాయి, వాహన నిర్వహణ వ్యయం ఎలా తగ్గుతుంది మరియు పర్యావరణ పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడవచ్చు అనే విషయాలను కంపెనీ ప్రతినిధులు వాహనదారులకు వివరించారు. ప్రస్తుతం సిఎన్‌జి వాహనాలను ఉపయోగిస్తున్న వారి కోసం సంస్థ ప్రవేశపెట్టిన "మైలేజ్ ప్లస్" బెనిఫిట్ ప్రోగ్రామ్ గురించి మరియు వినియోగదారులు వాడే ఇంధన పరిమాణాన్ని బట్టి కిలో సిఎన్‌జిపై రూ:3 వరకు తగ్గింపు పొందవచ్చు. దీనివల్ల ప్రతి నెలా అదనపు పొదుపు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం థింక్ గ్యాస్ ఏ.ఎన్. కె జీపీ బృంద ప్రతినిధులు – అనుపమ్, సందీప్ మరియు మోహన్ వినియోగదారులు మరియు రవాణాదారులతో ముఖాముఖిగా మాట్లాడి, సిఎన్‌జి ఇంధనాన్ని వాడటం వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను



వివరించారు. ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా వినియోగదారులు మరియు రవాణాదారులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించిన ఫెరారీ

**న్యూఢిల్లీ:** లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఫెరారి కొత్తగా పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారను ఆవిష్కరించింది. లూస్ అనే ఆ కారు ఖరీదు సుమారు ఆరున్నర లక్షల డాలర్లు. ఇటలీ బ్రాండ్ ఫెరారీ కంపెనీ తొలిసారి ఫైవ్ సీటర్ వాహనాన్ని తయారు చేసింది. లవ్‌ఫ్రమ్ ఏజెన్సీ సహకారంతో దీన్ని డిజైన్ చేశారు. సోషల్ మీడియాలో కొత్త ఎలక్ట్రిక్ ఫెరారీ కారుపై ప్రశంసలు కురుస్తున్నాయి. మాస్టర్‌క్లాస్ డిజైన్‌లో ఉన్నట్లు కొందరు పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రిక్ కార్ల వ్యాపారంలో ప్రస్తుతం డిమాండ్ తక్కువగా ఉంది. దీంతో సూపర్ కార్లు తయారు చేసే లాంబోర్గిని, పోర్స్ కంపెనీలు ప్రస్తుతం ఈవీ కార్లను అనుకున్నంత ఉత్పత్తి చేయడం లేదు. చైనా బ్రాండ్ల నుంచి తీవ్రమైన పోటీ ఉన్న నేపథ్యంలోనూ లగ్జరీ కంపెనీలు ఈవీ కార్లను లాంచ్ చేయలేకపోతున్నాయి. లూస్ అంటే ఇటలీ భాషలో కాంతి అని, ఈ కారును డెవలప్ చేసేందుకు అయిదేళ్లు పట్టిందని ఫెరారీ సీఈవో బెనడెట్టో విగ్నా తెలిపారు. లూస్ ఎలక్ట్రిక్ కారు వీల్స్‌కు ఎలక్ట్రిక్ మోటార్లు ఉన్నాయని, కేవలం 2.5 సెకన్లలో ఆ కారు 96 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని ఫెరారీ నిపుణులు చెబుతున్నారు. కారుకు



సంబంధించిన అన్ని పరికరాలను ఇన్‌హౌజ్‌లోనే తయారీ చేసినట్లు చెప్పారు.

## ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో మురళీకృష్ణంరాజు కీలక సూచనలు

**--ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా**

**పనిచేయాలని బూత్ స్థాయి నేతలకు పిలుపు**



**పశ్చిమగోదావరి జిల్లా మే 26(ప్రజా జ్యోతి ప్రతినిది)** భీమవరం నియోజకవర్గంలో మంగళవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నమిల్లి వెంకటరాయుడు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ స్థాయి కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్‌రాజు, నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరు ఉమాబాల, జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు డీవీడీ ప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి సుబ్బారావు, జిల్లా ఎస్ఐఆర్ కార్యక్రమ పరిశీలకులు కామన నాగేశ్వరరావు, పడాల కిషోర్‌రెడ్డి, బూత్ లెవల్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంబదూరు లో మహానాడు కు టిడిపి శ్రేణులు తరలిరండి

**ఎస్ ఎల్ ఆర్ ప్రాంగణం మహానాడు కోసం ముస్తాబు**



**కంబదూరు మే 26:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న ఎస్ ఎల్ ఆర్ కళ్యాణ మండపం నందు ఈనెల 27, 28, (బుధవారం)( గురువారం) వర్చువల్ విధానంలో జరగనున్న పసుపు పండుగ (మహానాడు) కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టిడిపి కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో తరలి రావాలని మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మహానాడు వేదికగా నిలుస్తుందని కార్యకర్తల ఐక్యతను చాటి చెప్పే మహాసభగ ఇది ఉండబోతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహానాడు ఏర్పాట్ల కోసం ఎస్ ఎల్ ఆర్ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. పార్టీ జెండాలు, బ్యానర్లు, స్వాగత తోరణాలతో ప్రాంగణం కలకలలాడింది. ఈ కార్యక్రమానికి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అన్ని వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మరాయుడు, యంగ్ ఇండియా భాష, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, ఆలయ ధర్మకర్త హనుమంత రాయుడు, ములకనూరు సుబ్బరాయుడు, అండేపల్లి ముత్యాలన్న, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానగూడూరులో బడి పండుగ కార్యక్రమం




**దువ్వూరు,మే26 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది బడి పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోఓ రమణయ్య మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోఓ -2 భాస్కర్ రాజు,తెదేపా నాయకుడు మల్లేష్ యాదవ్,పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు,అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది,విద్యార్థుల,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్

# నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు

అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....

అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...

06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు 1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39, 65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై

# ప్రజల్లో అవగాహన పెంచాలి



**రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# అరెస్ట్‌కు సిద్ధం... బెయిల్ అడగను

**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నా యని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. “నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి” అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. “నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది” అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయనంటే నాకు గౌరవంఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. “ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?” అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. “తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి” అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. “నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి” అని గట్టిగా హెచ్చరించారు.

## బద్వేల్ నియోజకవర్గంలో 27 28న మహానాడు కార్యక్రమం విజయవంతం చేయండి

డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 27 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో జరగబోయే మహానాడు కార్యక్రమం విజయవంతం చేయాలని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులు తుగ్గల నాగేంద్ర లు తెలియజేశారు, వారినివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో 12 క్లస్టర్లు పార్టీ అధిస్థానం నాకు అప్పచెప్పిందని ప్రతి ఏరియా క్లస్టర్ ఇన్చార్జీలు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒకరు కలసి కట్టుగా నిలబడి మహానాడు కార్యక్రమం వైభవంగా చేయాలని పార్టీ నాయకులకు ఆయన తెలియజేశారు, అదేవిధంగా తుగ్గల నాగేంద్ర మాట్లాడుతూ టిడిపి పార్టీ అనేది ఒక ఉమ్మడి కుటుంబం లాంటి దని, ఎలాంటి విభేదాలు లేకుండా అందరూ కలిసి మహానాడు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్లూరు మాలపల్లి చంద్రయ్య ఇంటిదగ్గర టెంకాయ చెట్టు లో పిడుగు పడి టెంకాయ చెట్టు దగ్ధం

తృటిలో తప్పిన ప్రాణాపాయ ప్రమాదం



**రామాపురం మే 26 ప్రజా జ్యోతి** రామాపురం మండలం చిట్లూరు మాలపల్లిలో చంద్రయ్య ఇంటి దగ్గర ఉన్న టెంకాయ చెట్టులో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఉరుములు మెరుపులు తో టెంకాయ చెట్టులో పిడుగు పడి టెంకాయ చెట్టు దగ్ధమైంది ఈ పిడుగుపాటుకు స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఉన్నట్టుండి గాలివాన రావడంతో భారీ ఉరుములు వల్ల ఆ గ్రామంలో ఉన్న చంద్రయ్య ఇంటిదగ్గర పిడుగుపాటుతో పరిసర ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.టెంకాయ చెట్టులో పెద్ద పిడుగు ఆటో వల్ల అదృష్టవశాత్తు అక్కడ ఉన్న ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## కోతుల చెరువులో కరెంటు కోత అల్లాడిపోతున్న జనం



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దొంత్తుకుర్రు పంచాయతీ శివారు కోతుల చెరువు గ్రామంలో గత 15 రోజులు రోజులుగా విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడుతున్నాయని దీంతో ప్రజలు అసహానానికి గురవుతున్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో 40 డిగ్రీలకు పైన దాటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం అల్లడి పోతున్నామని రోజంతా కష్టపడి సాయంత్రం సమయంలో ఉపశమనం పొందుదాం అనుకునే లోపు విద్యుత్ కోతలు వలన ముఖ్యంగా రాత్రి వేళలో కోతుల చెరువు గ్రామస్తులు నరకయాతన చూస్తున్నామని . గంట గంటకు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో వలన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పేషెంట్లు మరియు వయసు మళ్ళిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతునమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులను అడగగా ప్రతిరోజు గంట లేదా రెండు గంటలు ఇలాగే ఉంటుందని సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మార్కెట్ యార్డ్ సమీప వీధుల్లో తీరిన తాగునీటి సమస్య

అధికారులకు, జనసేన నేత కడారి తమ్మయ్యకు కృతజ్ఞతలు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు:స్థానిక గాంధీనగర్ 10వ వార్డులోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న చివరి రెండు వీధుల ప్రజల తాగునీటి కష్టాలు తీరాయి. గత కొన్ని రోజులుగా ఈ వీధులకు మున్సిపల్ కుళాయిల ద్వారా నీరు అందకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి, అలాగే జనసేన పార్టీ నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఇబ్బందులపై తక్షణమే స్పందించిన అధికారులు, జనసేన నాయకులు ఆ వీధులకు వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. వేసవి కాలంలో తమ సమస్యను వెంటనే గుర్తించి, నీటి ట్యాంకర్ పంపి దాహార్తిని తీర్చినందుకు వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు, జనసేన నేత కడారి తమ్మయ్య నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,